ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
మంగళవారం 1 ఆగస్టు 2017

ఎయిర్‌పోర్ట్‌లో చాయ్ అడ్డాను ప్రారంభించిన నాయిని

సినీ నటుడు అభినవ్‌సర్ధార్ ఎయిర్‌పోర్టులో ఏర్పాటు చేసిన చాయ్ అడ్డాను సోమవారం హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ చాయ్‌ను దేశవిదేశాల ప్రయాణికులకు రుచి చూపించే ఉద్దేశంతో ఈ సెంటర్ ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని నాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ సెలబ్రెటీలు ఆర్పీపట్నాయక్, అభినవ్‌సర్ధార్ మునాలీ, శ్రవణ్ సుచిత్ర, సింగర్ మధు తదితరులు పాల్గొన్నారు.



చాయ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

ఇప్పట్లో లేనట్లే..

గులాబీ నేతల్లో గుబులు

నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం మౌనం

ఈ సారికి అవకాశాలు తూచ్..

పార్టీ నాయకత్వ సంకేతాలతో నేతల్లో నిరాశ

సిట్టింగ్‌లందరికీ టిక్కెట్ దక్కేనా?.. ఆందోళనలో ఫిరాయింపుదారులు

ప్రతి నియోజకవర్గంలోనూ టిక్కెట్ కోసం పోటాపోటీ

పనితీరు ఆధారంగా టిక్కెట్ ఇచ్చే యోచనలో పార్టీ

నియోజకవర్గాల పునర్విభజనపై గంపెడాశలు పెట్టుకున్న గులాబీ నేతలకు ఇప్పుడు టెన్షన్ పట్టుకుంది. ఈసారికి నియోజకవర్గాల పునర్విభజన లేనట్లేనని సీఎం నుంచి సంకేతాలు అందడంతో నేతల్లో అలజడి మొదలైంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉమ్మడి జిల్లాలో రాజకీయ పరిస్థితుల మారిపో యాయి. అధికార టీఆర్ఎస్ పార్టీ వేగంగా పావులు కదిపి ప్రతిపక్షాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. దీంతో భారీగా టీఆర్ఎస్‌లోకి వలసలు జరిగాయి. వాస్తవానికి వీరంతా కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ భరోసాతోనే టీఆర్ఎస్‌లో చేరారు. కానీ నియోజక వర్గాలపెంపుపై కేంద్రం స్వరం మార్చడంతో పార్టీ నేతల్లో గుబులు మొదలైంది.

7 లో



'హరితహారం' ప్రపంచానికే ఆదర్శం



మక్తమాదారం గేటు వద్ద మొక్క నాటుతున్న మంత్రి

- రాష్ట్రంలో ఉద్యమంగా కొనసాగుతున్న మొక్కల పెంపకం
- అన్నివర్గాల నుంచి అనూహ్య స్పందన
- జిల్లాలో 1.70 కోట్ల మొక్కల పెంపకమే లక్ష్యం
- రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

20 లో

ముగిసిన ఆపరేషన్ 'ముస్కాన్-3'

- 87 మంది పిల్లలకు పని నుంచి విముక్తి
- యజమానులపై కేసుల నమోదు..
- విముక్తుల్లో.. 85 బాలకార్మికులు, 2 బిక్షాటన పిల్లలు
- వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలే అధికం

11 లో



పని నుంచి విముక్తి పొంది తల్లిదండ్రుల వద్దకు చేరిన పిల్లలు

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ



విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేస్తున్న మహిళలు

11 లో

మొయినాబాద్ మండలం పెద్దమంగళారంలో దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. వందలాదిమంది భక్తులు పాల్గొని అభయ ఆంజనేయస్వామి, నవగ్రహ, గణపతి, నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి క్షీరాభిషేకం చేశారు.

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

రైతు సమగ్ర సర్వే పూర్తి

- జిల్లాలో మొత్తం 15,860మంది రైతులు
- భూమితో పాటు పంటల సాగు వివరాల నమోదు
- వ్యవసాయ శాఖ ఏడీ శోభారాణి

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)



రైతులపై పక్కా సమాచారం సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసా య శాఖ అధికారులు ఇంటింటికి తిరిగి రైతు సమగ్ర సర్వే చేపట్టారు. మేడ్చల్-మల్కాజ్‌గిరిలో సర్వే పూర్తయింది. జిల్లాలో చేపట్టి సర్వేపై వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.శోభారాణి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో చేపట్టిన రైతు సమగ్ర సర్వే దాదాపుగా పూర్తయింది. పూర్తిస్థాయి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపేందుకు సిద్ధం చేస్తున్నాం. జిల్లాలోని పలు మండలాల్లో ఇతర రాష్ట్రాలు, జిల్లాలకు చెందిన వారు భూములను కొనుగోలు చేశారు. వారికి సంబంధించిన సమాచారం గ్రామస్థుల వద్ద కూడా లేదు. కొంతమంది ఆలస్యంగా పట్టాదారు పాసుపుస్తకాలను, ఆధార్‌కార్డులను అందజేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులకు వచ్చినటువంటి వాటిని వెంటనే నివేదికలో పొందుపరుస్తున్నాం. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోని పక్షంలో వెంటనే సంబంధిత వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలి. మేడ్చల్- మల్కాజ్‌జిల్లాలో గ్రామీణ,పట్టణ ప్రాంతాలతో కలిసి ఉన్నప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తిచేశాం. జిల్లాలో 14రెవెన్యూ మండలాలు ఉన్నాయి. 77 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 6మండలాల్లోని పలు గ్రామాల్లోని రైతులు మాత్రమే వ్యవసాయ పనులు చేపడుతున్నారు. జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట్, కీసర,ఘట్‌కేసర్ గ్రామీణ మండలాలు కాగా,దుండిగల్ గండిమైసమ్మ, కుత్బుల్లాపూర్ సెబీ అర్బన్ మండలాలు. మిగతా 8మండలాలు పూర్తిగా పట్టణ ప్రాంతంలో ఉన్నాయి. జిల్లాలో మొత్తం 37,821ఎకరాల వ్యవసాయ భూమి పంటల సాగుకు అనుకూలంగా ఉంది. సమగ్ర రైతు సర్వే ప్రకారం జిల్లాలో వ్యవసాయ భూముల ఉన్న రైతు కుటుంబాలు 15,860మంది ఉన్నారు. సాగుకు ఉపయోగకరంగా 19,546 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఉంది.

గ్రామీణప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, కందులు, పెసర్లు, కూరగాయల పంటలు సాగు చేస్తుండగా, శివారు మండలాల్లో పలు రకాల కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 10వేల హెక్టార్లలో, రబీ సీజన్‌లో 5వేల హెక్టార్లలో పలు రకాల పంటలను సాగుచేస్తారు. 50శాతం వరి పంటపైనే ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు గ్రామాల్లో రైతుల వారీగా సాగు వివరాలను సేకరించాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇతర పథకాల అమలుకు ఈ సర్వే ఎంతో మేలు చేకూరుస్తుంది.

పదవీ విరమణ

వయసు పెంపు లేనట్లే..

- ప్రతిపాదనను పక్కన పెట్టిన ప్రభుత్వం
- ప్రభుత్వ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు





వికారాబాద్ ఫీచర్స్: ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును మరో రెండేళ్ల పాటు పొడిగించాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పక్కన పెట్టింది. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 ఏళ్లుగా ఉంది. అయితే దానిని 60 ఏళ్లకు పెంచాలంటూ ఉద్యోగ సంఘాల నుండి వినతులు వెల్లువెత్తడంతో ప్రభుత్వం మొదట్లో ఈ ప్రతిపాదనను స్వీకరించింది. దీనిపై ఆర్థిక శాఖ 6 నెలల క్రిందటే ప్రతిపాదిత ఫైలును ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరవేసింది. అయితే ఈ ప్రతిపాదనపై నిరుద్యోగుల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రిటైర్మెంట్ వయసును పెంచేది లేదని తేల్చి చెప్పారు. దానికి కొనసాగింపుగా ఆర్థిక శాఖ పంపిన ఫైలును ముఖ్యమంత్రి కార్యాలయం వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలలో గందరగోళం నెలకొనడం, డీఎస్సీ లాంటి కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం అవుతుండడం, కోర్టు కేసులతో కొన్నింటిని రద్దు చేయాల్సిన పరిస్థితి తలెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం రిటైర్మెంట్ వయసు పెంపు మంచిది కాదని భావిస్తోంది. ఇది నిరుద్యోగుల ఆందోళనను మరింత పెంచినట్లవుతుందని భావించింది. పదవీ విరమణ వయసును యధాతథంగా ఉంచాలన్న సర్కారు నిర్ణయంపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులు రిటైర్మెంట్ వయసును పెంచితే బాగుండేదని కొందరు, పెంచకపోయినా నష్టమేమీ లేదని మరి కొందరు అభిప్రాయ పడుతుండగా నిరుద్యోగులు మాత్రం రిటైర్మెంట్ వయసును యథాతథంగా ఉంచాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయం స్వాగతించదగిందే..



పదవీ విరమణ వయసును యథాతథంగా ఉంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం. ఇప్పటికే ఉద్యోగాలు లేక చాలా మంది నిరుద్యోగులు అష్ట, కష్టాలు పడుతున్నారు. వేసిన నోటిఫికేషన్లు రద్దు కావడం, కొత్తగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో నిరుద్యోగుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఈ పరిస్థితుల్లో పదవీ విరమణ వయసును పెంచితే నిరుద్యోగులకు మరింత నష్టం జరుగుతుంది.

- మల్లేశం, పీరంపల్లి, కుల్కచర్ల మండలం

పరిమితి పెంచితే బాగుండేది



ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచుతారంటూ ఉద్యోగులు గత మూడేళ్లుగా ఆశలు పెంచుకున్నారు. అదే జరిగితే లక్షలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరుతుంది. అయితే తాజాగా ప్రభుత్వం ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. నిరుద్యోగులకు నష్టం రాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని ఉండవచ్చు. కాబట్టి ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- వీరేశం, ఉపాధ్యాయుడు, రాస్నం ఉన్నత పాఠశాల

ఉద్యోగులకు నష్టమేం లేదు



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును యధాతథంగా ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల ఉద్యోగులకు వచ్చే నష్టం లేదు. నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుని ఉంటుంది. 58 ఏళ్లకు రిటైర్మెంట్ కావడమేనది చాలా ఏళ్లుగా కొనసాగుతున్న ప్రక్రియ. దాన్ని ఇప్పటికిప్పుడు మార్చాల్సిన అవసరమేం లేదు.

- తపస్ కుల్కచర్ల మండల అధ్యక్షుడు రమేష్ కుమార్

'బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి'

షాబాద్ : బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీసేనా రాష్ట్ర అధ్యక్షుడు బర్క కృష్ణాయాదవ్ అన్నారు. సోమవారం ఆయన షాబాద్‌లో బీసీసంక్షేమ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 5, 6, 7 వ తేదీలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో తక్షణమే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించారు. డిమాండ్ చేశారు. ఆదాయ పరిమితిపై క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపోల్ నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు.

నన్నే డబ్బులు అడుగతావా..

- కడ్తాల్ టోల్‌గేట్ ఉద్యోగిపై బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ కుమారుడి దాడి

అమన్‌గల్: నా కారు ఆపి డబ్బులు అడుగుతావా....నీకెంత ధైర్యం అంటూ బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లక్ష్మీ కుమారుడు మనీష్‌గౌడ్ తన స్నేహితులతో కలిసి కడ్తాల్ టోల్‌ప్లాజా ఉద్యోగిపై దాడి చేశాడు. ఎల్‌బీనగర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగాని రామ్మోహన్‌గౌడ్, కార్పొరేటర్ లక్ష్మీల కుమారుడు మనీష్‌గౌడ్ మరో ఐదుగురు స్నేహితులు కలిసి కారులో శ్రీశైలం వెళ్లారు. సోమవారం తిరుగు ప్రయాణం అయ్యారు. రంగారెడ్డి జిల్లా మైసిగండి కడ్తాల్ టోల్ ప్లాజా వద్దకు రాగానే అక్కడ ఉన్న రాజేష్ అనే ఉద్యోగి కారు ఆపి డబ్బులు అడిగాడు. డ్రైవింగ్ సీటులో ఉన్న అరుణ్‌రెడ్డి కిందకు దిగి రాజేష్‌తో వాగ్వాదానికి దిగాడు. ఇంతలో వెనుక సీట్లో కూర్చున్న మనీష్‌రెడ్డి కిందకు దిగి కారును ఎందుకు ఆపావు అంటూ రాజేష్‌పై చేయి చేసుకున్నాడు. కారులో ఉన్న మిగతా వారు తీవ్రంగా కొట్టాడు. కడ్తాల్ ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని రాజేష్‌ను చికిత్స నిమిత్తం సమీపంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మనీష్‌గౌడ్, అరుణ్‌రెడ్డితో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు అచ్చన మల్లేష్

ఉద్యోగపర్వం



యాచారం: ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రాతిపదికన అర్హతల నుగమనంలో పెట్టుకొని ఉపాధ్యాయులను జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి. 223 జీవోను రద్దు చేయాలి. ప్రతి పల్లెల్లో విధిగా కేజీ నుంచి ఆంగ్లబోధన కొనసాగిస్తేనే ప్రభుత్వ బడులకు మనుగడ ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం గమనంలో పెట్టుకోవాలి. తక్షణమే ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. రెండు లేదా మూడు గ్రామాలకో గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకోవాలి. జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విధిగా పీడీని నియమించి ఆటల్లో బాలబాలికలకు తర్ఫీదునివ్వాలి. ఈ ఏడాది చివరివరకైనా డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి పాఠశాలకు ప్రత్యేకంగా క్లర్క్‌ను నియమించడంతో పాటు కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలి. ప్రతి పాఠశాలకు విధిగా నైట్‌వాచ్‌మెన్‌ను నిమించాలి. ప్రతి పాఠశాలకు శుద్ధమైన వాటర్ ఫిల్టర్‌లను అందించాలి. జెడ్పీ ఉన్నత పాఠశాలల మెయింటెన్స్ గ్రాంటును 35 వేల రూపాయల దాక పెంచాలి.

పాముకాటుకు బీటెక్ విద్యార్థి మృతి


మృతి చెందిన వెంకటరమణ(ఫైల్)

కందుకూరు : పాముకాటుకు బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితులు కందుకూరు పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన తొంట మల్లేష్ కుమారుడు తొంట వెంకటరమణ(23) ఆదివారం రాత్రి భోజనం చేసి ఇంట్లో పడుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున 2గంటలకు పడుకున్న దుప్పటిలో నూనెకట్ల పామును గమనించిన వెంకటరమణ, కుటుంబ సభ్యులతో కలిసి దానిని చంపివేశారు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అతనిని నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం 1.30 గంటలకు మృతిచెందాడు. తండ్రి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మల్లేష్, శోభమ్మలకు ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మస్కు బాబు మాట్లాడుతూ గ్రామంలో బీటెక్ చదివిన విద్యార్థి మృతి చెందడం బాధాకరంగా ఉందన్నారు. ఇంటి పరిసర ప్రాంతంలో పాత గోడలు ఉండడం వలన పాములు సంచరించాయన్నారు. దాని వలనే చేతికొచ్చిన వ్యక్తిని కోల్పోయినట్లయిందన్నారు.

బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా షేక్‌మోసిన్


నియామకపత్రం అందుకుంటున్న షేక్‌మోసిన్

మంచాల : మంచాల మండలానికి చెందిన షేక్‌మోసిన్ బీజేపీ అనుబంధ మైనారిటీ మోర్చా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యాడు. ఈ మేరకు మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జా షకీల్ అలీబేగ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.లచ్చిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా షేక్‌మోసిన్ మాట్లాడుతూ మైనారిటీల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మంచాల వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మాదగోని రాజుగౌడ్, దళితమోర్చా మండల అధ్యక్షుడు శివిరాల పాండు, వి.వెంకట్‌రెడ్డి, యశమోని శేఖర్, చిల్లాపురం మధు, శేఖర్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, గౌర కిష్టయ్య, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన సీత్ల సంబురాలు

ఆమనగల్లు : ఆమనగల్లు మండలం రాంనుంతల తండాలో సీత్ల సంబురాలు అంబురాన్నంటాయి. గిరిజనుల సంస్కృతీ, సంప్రదాయాన్ని చాటాయి. సోమవారం సీత్ల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. యేడాదికోసారి జరుపుకునే సీత్ల పండుగ నేపథ్యంలో బతుకుదెరువు కోసం వివిద ప్రాంతాలకు వెళ్లిన తండా గిరిజనులంతా రాంనుంతలకు చేరుకున్నారు. దీంతో తండాలో సందడి వాతావరణం, ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గిరిజన మహిళలు, యువతులు పట్టువస్త్రాలు ధరించి నైవేద్యంతో ఊరేగింపుగా తండా సమీపంలోని సీత్లా అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి సకల బాధలు తీరాలని, తండా అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ సందర్భంగా గిరిజనులు పూజలు నిర్వహించారు. ఆదివారం తీజ్ ఉత్సవాలు జరుపుకున్న గిరిజనులు సోమవారం సీత్ల ఉత్సవాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు హుమ్లానాయక్, పంతునాయక్, శ్రీనునాయక్, అరవింద్‌నాయక్, రమేష్ నాయక్ ఆనంద్‌నాయక్‌లు పాల్గొన్నారు.



విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు

శంషాబాద్ జోన్ షీ టీమ్ ఎస్ఐ దెబోరా



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ దెబోరా

ఆమనగల్లు : విద్యార్థినిలు, యువత, మహిళలను ఎలాంటి వేధింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని శంషాబాద్ జోన్ షీటీమ్ ఎస్ఐ దెబోరా హెచ్చరించారు. ఆకతాయిల వేధింపులు, అసభ్య ప్రవర్తనలపై విద్యార్థినిలు, మహిళలు ధైర్యంగా షీ టీమ్‌లకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి వేధింపులకు గురిచేసే ఆకతాయిల ఆటలు కట్టిస్తామని ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో సోమవారం కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు షీటీమ్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమనగల్లు ఎస్ఐ ఎల్లపురెడ్డి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి షీటీమ్ ఎస్ఐ దెబోరా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకతాయిల వేధింపుల నుంచి ఎలా ఎదుర్కోవాలని అవగాహన కల్పించారు. ఎవరైన విద్యార్థులు, యువకులు వేధిస్తే, వెంట అనుసరిస్తే వెంటనే వాట్సాప్ ద్వారా కాని, 100 నెంబర్ డయల్ చేసిగాని నేరుగా తనకైన ఫోన్ చేయవచ్చునని దెబోరా విద్యార్థినిలకు సూచించారు. అలాంటి యువకులు, ఆకతాయిలు, వారి తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వారి పరివర్తనలో మార్పు తీసుకు వస్తున్నట్లు చెప్పారు. విద్యార్థినిలు సత్ప్రవర్తనతో ముందుకుసాగి జీవితాన్ని పూలబాటగా మలచుకోవాలే తప్ప ఎలాంటి చెడు ప్రభావాలకు, ఆకర్షణలకు గురికావద్దని దెబోరా సూచించారు. ఎస్ఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ విషయంలో కఠిన వైఖరి తప్పదని హెచ్చరించారు. ఎవరైన తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం అందిస్తే వారి ఆట కట్టిస్తామని తెలిపారు. విద్యార్థులు మత్తుమందులు, డ్రగ్స్, మద్యం, గుట్కా, దూమపానానికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, నిర్వాహకులు అవ్వారి శివలింగం, జగన్, చందునాయక్, వెంక్యానాయక్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుల నిర్మూలనకు యువత పాటుపడాలి

దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు జేబీ రాజు


సంఘం శరణం గచ్ఛామి సభలో మాట్లాడుతున్న సీఐ విజయ్‌కుమార్

కందుకూరు : నాటి అంబేద్కర్ స్ఫూర్తిని పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకుని కుల నిర్మూలన కోసం పాటుపడాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు జేబీ రాజు పిలుపునిచ్చారు. కేవీపీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర(సంఘం శరణం గచ్ఛామి) నాటక ప్రదర్శన సభలో పాల్గొని మాట్లాడారు. దేశంలో కులమతాలకు తావునివ్వకుండా అన్ని కులాల ప్రజలు కలిసి మెలసి ఉండాలనే అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జరగడం లేదన్నారు. స్వాతంత్రం అనంతరం వెనుకబడిన కులాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పిస్తే వారు కొంతైన అభివృద్ధి చెందుతారని రాజ్యాంగంలో రిజర్వేషన్ వ్యవస్థను పొందుపరిస్తే దానిని కూడ పాలకులు రాజకీయ కోణంలోనే ఆలోచిస్తున్నారు తప్ప అన్ని వర్గాల ప్రజలకు సమానత్వం చూపడం లేదన్నారు. నేటికి గ్రామీణ ప్రాంతాల్లో అంటరానితనం కొనసాగుతుందన్నారు. ఇప్పటికైన వెనుకబడిన ప్రతి కులాల ప్రజలు విద్యారంగంలో రాణిస్తూ అంటరానితనాన్ని రూపుమాపడానికి నిరంతరం కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కందుకూరు సీఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉన్నప్పుడే దేశం మరింత పురోగతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సర్పంచ్ మన్నె జయేందర్, లాయర్స్ బార్ అసోషియేషన్(మహేశ్వరం) అధ్యక్షుడు ఇ.ఇజ్రాయేల్, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు కటికల శ్రీహరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రాంచందర్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి.యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు పొట్టి సంజీవ, సీపీఐ మండల కార్యదర్శి కేజీ శంకర్, సీఐటీయూ మండల కార్యదర్శి ఎ.కుమార్, ఎస్ఎఫ్ఐ మహేశ్వరం డివిజన్ కార్యదర్శి గూడూరు భాస్కర్, కేవీపీఎస్ మండల కార్యదర్శి ఆర్.చందు, అధ్యక్షుడు మహేష్, వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి బి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో పేకాట ఆడుతున్న డ్రైవర్ల అరెస్టు

శంషాబాద్ : అంతర్జాతీయ విమానాశ్రయం పరిసరాల్లో పేకాట ఆడుతున్న కారు డ్రైవర్లపై స్పెషల్ ఆపరేషన్ టీం(ఎస్‌వోటీ) పోలీసులు సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఆరుగురు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,100లను స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బును స్వాధీనం చేసుకుని వారిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నారు.

‘హరితహారం’లో వెనుకబడ్డారు..


ప్రజావాణిలో ప్రజా సమస్యలు వింటున్న జేసీ

- నిర్లక్ష్యం చేసే శాఖలపై చర్యలు
- ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి
- ‘ప్రజావాణి’లో జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : హరితహారం అమలులో కొన్ని శాఖలు వెనుకబడ్డాయి. నిర్దేశించిన లక్ష్యం చేరుకోకుంటే ఉపేక్షించేది లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ సుందర్ అబ్నార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అధికారులతో హరితహారంపై సమీక్షించారు. హరితహారం అమల్లో పలు శాఖలు వెనకబడ్డాయని చెప్పారు. ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా అధిగమించాలని స్పష్టం చేశారు. అటవీశాఖ, వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి శాఖలు హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖకు లక్ష మొక్కలు లక్ష్యంగా నిర్దేసిస్తే... ఇప్పటివరకు 3,300 నాటడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే మైన్స్ శాఖ 1,905, మెడికల్ 2,670, ఇరిగేషన్ 76 వేలు నాటడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాకు మొత్తంగా 1.70 కోట్లు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యం నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం ఆగస్టు 17 నుంచి నిర్వహించటం జరుగుతుందని దీనికి సంబంధించి శేరిలింగంపల్లిలోని 32 కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సహకరించటం లేదని జిల్లా వైద్యాధికారి బాలాజీ పవార్ జేసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు డీఈవో సత్యనారాయణరెడ్డిని ఆదేశించి ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమానికి సహకరించకుంటే ఎలా అని ప్రశ్నించారు. డీఐవోను డీఈవోకు అప్పగించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు రుబెల్లా టీకాలను, డీఎం అండ్ హెచ్‌వో విద్యాశాఖ సమన్వయంతో తప్పనిసరిగా వేయించేలా చర్యలు చేపట్టాలనితెఎలిపారు. తమ శాఖలో ఉన్న ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను తెలిపే నివేదికను వెంటనే పంపించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తుల్లో.. 30 రోజులు దాటిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. జేఎన్ఎన్‌యుఆర్ఎం, ఆహార భద్రతకార్డులు, పెన్షన్లు, రుణమాఫీ, ఆహార భద్రత తదితర సమస్యలపై 58 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ప్రత్యేక డిప్యూటీ తహసీల్దార్ స్వర్ణలత, తదితరులున్నారు.

నేడు చేవెళ్లలో జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పర్యటన

చేవెళ్ల రూరల్‌: ఈనెల 1వ తేదిన చేవెళ్ల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి హాజరు కానున్నరని జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా, గొల్లపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ జడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి లచే మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో అంగన్‌వాడీ భవనం, దేవునిఎర్రవల్లి గ్రామంలో స్కూల్ భవనం, దామరిగిద్ద గ్రామంలో పంచాయతీ భవనం ప్రారంభించే కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అటకెక్కిన కంప్యూటర్ విద్య

● పాఠశాలల్లో కంప్యూటర్లు ఉన్నా.. ప్రయోజనం సున్నా..

చేవెళ్ల రూరల్‌ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంప్యూటర్ విద్య అటకెక్కింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న ఈ రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, శంకర్‌పల్లి, మొయినాబాద్ తదితర మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరోతరగతి విద్య అందించే దుకు ఆయా పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం 2009లో ప్రైవేట్ సంస్థ ద్వారా ఒక్కో ఉన్నత పాఠశాలలకు 10 నుంచి 15 కంప్యూటర్లను, ఒక ట్యూటర్‌ను ఏర్పాటు చేసింది. ప్రైవేట్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ముగియడం సదరు సంస్థతో మరలా ఒప్పందం చేసుకోకపోవడంతో బోధన సిబ్బందిని కూడా తొలగించారు. దీంతో ఆయా పాఠశాలల్లో కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు కొద్ది రోజులపాటు విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించారు. గతేడాది ప్రభుత్వం సైన్స్, గణితం ఉపాధ్యాయుల ద్వారా కంప్యూటర్ విద్యను అందించాలని నిర్ణయించగ ఉపాధ్యాయుల నుంచి వ్యతిరేకత రావడంతో ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.


చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న కంప్యూటర్లు

కంప్యూటర్ విద్యను నేర్పించాలి



విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లను ఉపయోగంలోకి తీసుకవచ్చి విద్యార్థులకు కంప్యూటర్ నేర్పించాలి. అధికారులు స్పందించి కంప్యూటర్ విద్య ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే విద్యార్థులు కంప్యూటర్ విద్యను కోల్పోతారు.

\- వై. ప్రశాంత్‌కుమార్

ఉపయోగంలోకి తీసుకరావాలి



విద్యార్థుల ఉపయోగార్థం ఉన్న కంప్యూటర్ విద్యను నేర్పించాలి. పోటీ ప్రపంచంలో కంప్యూటర్ అవసరం చాలా పెరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలి. లక్షలు ఖర్చు చేసిన తెచ్చిన కంప్యూటర్లు వాడకపోతే తుప్పుపాడుతాయి. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు. ఉన్నతాధికారులు స్పందించాలి.

\- మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ యూత్‌కాంగ్రెస్, కార్యదర్శి

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

● హర్షం వ్యక్తం చేస్తున్న విద్యుత్ సిబ్బంది


క్షీరాభిషేకం చేస్తున్న విద్యుత్ సిబ్బంది

చేవెళ్ల రూరల్‌: విద్యుత్ శాఖలో కొన్ని సంవత్సరాలు పని చేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని ప్రభుత్వం పర్మినెంట్ చేస్తున్నట్లు ప్రకటించడంతో సిబ్బంది సోమవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం యూనియన్ నాయకులు సతీష్, మల్లేశ్, నర్సింలు, యాదయ్య, రాంచంద్రయ్య, శ్రీశైలంలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు కాంట్రాక్టు పద్ధతిలో విద్యుత్ శాఖలో పని చేస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల సబ్ డివిజన్‌లో 96మంది కాంట్రాక్టు సిబ్బందికి పర్మినెంట్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏడీఈ అశోక్‌రావు, ఏఈ మురళీధర్, లైన్ ఇన్‌స్పెక్టర్లు రాములు, ఖరీం, సిబ్బంది శ్రీనివా స్, యాదయ్య, మల్లేశ్, ఆయా సబ్‌స్టేషన్ల ఆపరేటర్లు ఉన్నారు.

'ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేస్తాం'

షాబాద్ : షాబాద్ మండలంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డుతో పాటు బస్సు సౌకర్యాంను ఏర్పాటు చేస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఏర్రోనిగూడ గ్రామస్థులు తమ ఊరిని బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని నగరంలోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామానికి బీటి రోడ్డుతో పాటు బస్సు సౌకర్యాంను కల్పిస్తామన్నారు. ఆయనన కలిసిన వారిలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

'విద్యార్థులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి'

శంకర్‌పల్లి: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ నర్సింలు పేర్కొన్నారు. శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన విద్యార్థి ఇంటికి చేరే వరకు వారిదే బాధ్యతని స్పష్టం చేశారు. ప్రమాదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధ, ఎంఈవో అక్బర్, వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి ఉన్నారు.

యోగాతోనే మానసిక ప్రశాంతత

● ఆశారాంబాపూజీ ఆశ్రమ ముఖ్య కార్యదర్శి పరమేశ్

షాబాద్ : యోగాతోనే మనిషి మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆశారాంబాపూజీ ఆశ్రమ ముఖ్య కార్యదర్శి పరమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలల్లో యోగా, సంస్కృతి, సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రణమయం, ధ్యానం, నైతిక విలువకు సంబంధించిన జ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. జ్ఞాపక శక్తి, ఏకగ్రతను పెంపొందించే ఉపాయాలు భ్రామరీ ప్రణయాం, త్రాటకం మొదలైనవి జీవితాన్ని జీవించే కళ సమయమనం బ్రహ్మచర్యం యొక్క గొప్పదనం గూర్చి తెలిపారు. అదే విధంగా విద్యార్థుల కోసం ఆశ్రమం ద్వారా ప్రచరించబడిన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాక రుషి ప్రసాద్ అనే మాస ప్రతికను కూడా అందజేశారు. నేటి ఆధునిక యుగంలో దైవంను మరిచి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దైవ భక్తి అలవర్చుకోవడం వల్లమానసిక ప్రశాంతతతో పాటు మంచి సంస్కరణలు వస్తాయన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. పాఠశాలలో 245 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి ప్రతి ఒక్కరికి 6 నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. సహకార సంఘం మాజీ ఛైర్మన్ ఈదుల నర్సింహులుగౌడ్, నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న పరమేశ్

'స్వార్థ రాజకీయాలు మానుకోవాలి'

శంకర్‌పల్లి: రాజకీయ నాయకులు స్వార్థం రాజకీయాలు మానుకోవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు హితవు పలికారు. మాసానిగూడ గ్రామంలో మాల సంక్షేమ సంఘం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ పేరుతో దళితులను విడగొట్టాలని చూడటం తగదని అన్నారు. గతంలోనే వర్గీకరణ అంశాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. మాసానిగూడ గ్రామకమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా మహేశ్, ఉపాధ్యక్షుడుగా ప్రసాద్, ప్రధానకార్యదర్శి పవన్ కుమార్, కార్యదర్శి జగన్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, మోహన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

'ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలి'

శంకర్‌పల్లి: ప్రభుత్వం తమకు వెంటనే జీతాలు పెంచాలని ఆదర్శ పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, సిబ్బంది కోరారు. ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్‌రావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. చాలీచాలని జీతాలతో నెట్టుకురాలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రూ. 15వేల వరకు ఇస్తామని రూ. 7500లే ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆగస్టు 1నుంచి నిరసన కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ ఆవేదనను అర్థం చేసుకుని వేతనాలు పెంచాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో చెన్నారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీకాంత్, నర్సింలు, అశోక్, వాణి, పారిజాత, సబిత, శాంత, లక్ష్మి, క్రిష్ణవేణి, తదితరులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శంకర్‌పల్లిలోని సాయినగర్, పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నిధులతో సోమవారం సీసీరోడ్ల పనులను ప్రారంభించారు. ఎల్వర్తి గ్రామంలో మిషన్ భగీరథలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన గ్రామాలలో అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాలు తదితర వాటిని కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మిషన్ భగీరథ, కాకతీయలతో గ్రామాలు ఎంతో అభివృద్ధిని సాధించనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేషం, సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచులు శ్రీధర్, మాణిక్‌రెడ్డి, ఎంపీటీసీలు విజయలక్ష్మి, అశోక్ కుమార్, మండల టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ ఉన్నారు.


సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

'సేవా దృక్పథమే ఉన్నతమైంది'

శంకర్‌పల్లి: సేవా దృక్పథమే ఉన్నతమైనదని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శంకర్‌పల్లికి చెందిన హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ నిరుద్యోగ యువకుడు గౌతమ్‌కు బతుకుదెరువు నిమిత్తం సుమారుగా రూ. 40వేల విలువ గల నూతన ఆప్పీ ట్రావెల్ ఆటోను సోమవారం వితరణగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు సహాయ సహకారాలు అందించేందకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. హెల్పింగ్‌హ్యాండ్ చేసే సేవలు అమోఘమని కొనియాడారు. కష్టాల్లో ఉన్న నిరుద్యోగ యువకునికి తాము ఉన్నామంటూ బాసటగా నిలవటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నవీన్, సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, జాకీర్, ఇద్రీస్, క్రిష్ణ, ఎజాస్, నాగరాజు, షారు, రాజు, విజయ్, జహంగీర్, మహేశ్, టిల్లు, అమీర్, అజ్జుబాయ్, నరేష్‌గౌడ్, మల్లేష్, గౌతమ్, రియాజ్, తదితరులు ఉన్నారు.

'విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి'

శంకర్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి ఎమ్మెల్యే సమక్షంలో సోమవారం టీఆర్ఎస్‌లో చేరారు. కళాశాల విద్యార్థులు టీఆర్ఎస్వీ సభ్యత్వం తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేసే అభివృద్ధి పథకాలతో ఇతర పార్టీల వారు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఒగ్గు మల్లేషం, సొసైటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచ్ శ్రీధర్, ఎంపీటీసీ అశోక్‌కుమార్, టీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, లక్ష్మీనర్సింహారెడ్డి, మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు శ్రీనాథ్‌గౌడ్ ఉన్నారు.

రూబెల్లా మీజిల్స్ టీకాలపై అవగాహన

మాడ్గుల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మీజిల్స్, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ లలిత అధ్యక్షతన జరిగిన సదస్సుకు డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో భీమానాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 9 నెలల నుంచి 15ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలందరికి విధిగా టీకాలు వేయాలని ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో సూచించారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. సదస్సులో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరుణించని వరుణుడు


కడ్తాల సమీపంలో వర్షంలేక వాడుతున్న మొక్కజొన్న పైరు

- ఎండుముఖం పడిన పంటలు ● ఆందోళనలో అన్నదాతలు
- వేసవిని తలపిస్తోన్న ఎండలు, ఉక్కపోత
- ముఖం చాటేసిన రుతుపవనాలు
- వారంరోజుల్లో వర్షాలు పడకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం

ఆమనగల్లు : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వరుసగా మూడేళ్ల పాటు సాగు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతూ వచ్చింది. కాగా ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే వర్షాలు రైతులను మురిపించాయి. దీంతో రైతులు పంటల సాగుకు ఉపక్రమించారు. అడపాదడపా సకాలంలో వర్షాలు కురవడంతో విత్తనాలను విత్తారు. ఈ ఏడాదైనా తమ కష్టాలు తొలగుతాయని వేలాది రూపాయలు అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడులు పెట్టారు. విత్తనాలు మొలకెత్తి పైర్లు ఎదుగుతున్న దశలో వర్షాలు ముఖం చాటేశాయి. దీంతో గ్రామాలలో ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది, ఆముదాలు తదితర పంటలు ఎండుముఖం పడుతున్నాయి. పదిరోజుల క్రితం అల్పపీడన ప్రభావంతో అక్కడక్కడ కొద్దిపాటి ముసురు వర్షాలు కురిశాయి. దీంతో పొలాల్లో తీవ్రంగా కలుపు ఏర్పడడంతో రైతులు దాన్ని గుంట్కలతో తొలగించారు. దీంతో భూమంతా ఇచ్చుకొని తడిలేక మొక్కలు క్రమంగా వాడుపడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడుతుందన్న భావనతో చేలు ఏపుగా ఎదుగుతాయని భావించిన రైతులకు మరోవైపు మండుతున్న ఎండలు ఆశనిపాతంలా తయారయ్యాయి. ఒక వైపు వేసవి తలపిస్తున్న ఎండలు, ఉక్కపోతతో చేలన్నీ వాడుపట్టి డీలా పడిపోయాయి. ఆమనగల్లు మండలంలో ఖరీఫ్‌లో 10,152 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం ఉండగా 8,210 హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి. ప్రధానంగా ఖరీప్‌లో పత్తి 4375 హెక్టార్లు, వరి 375 హెక్టార్లు, జోన 590 హెక్టార్లు, మొక్కజొన్న 1575 హెక్టార్లు, ఆముదం 75 హెక్టార్లు, కంది 345 హెక్టార్లు, కూరగాయ పంటలు 65 హెక్టార్లలో సాగుచేశారు. పత్తి, మొక్కజొన్న పంటలకు రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. తీరా వరుణదేవుడు కరుణించక ఆయాపైర్లు వాడుముఖం పట్టాయి. దీంతో పైర్లను ఎలా కాపడుకోవాలో ఎటూ పాలుపోక అన్నదాతలు ఆందోళనలు చెందుతున్నారు. మరో వారం రోజుల్లో వర్షాలు కురవకపోతే వాడుపట్టిన పత్తి, మొక్కజొన్న, జొన్న, కంది పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు వేదనకు లోనవుతున్నారు. మూడేళ్ల పాటు కరువుతో ఇబ్బంది పడ్డ రైతాంగానికి ఖరీఫ్ ప్రారంభంలోనే మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. దీంతో బతికేదెలా అని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. రుతుపవనాలు దయతలచక, రాలని చినుకుల కోసం ఆకాశానికేసి ఎదురు చూడడం రైతులకు దినచర్యలో భాగమైంది.


విఠాయిపల్లిలో తడిలేక ఎండుముఖం పడుతున్న పత్తి పంటలు

పంటలు వాడుపడుతున్నాయి..



వర్షాలు లేక పంటలు వాడుపడుతున్నాయి. వారం రోజుల్లో వర్షం రాకపోతే ఎండిపోయే ప్రమాదం ఉంది. ఐదున్నర ఎకరాలలో పత్తి, ఎకరంలో జొన్న పంట సాగుచేశా. ఇప్పటికే అప్పు తెచ్చి రూ.30 వేలు పెట్టుబడి పెట్టా. ఎలా తీర్చాలో, వేసిన పంట చేతికొస్తుందో, రాదో అర్థంకావడం లేదు. వరుణ దేవుడు కరుణిస్తేనే పంటలు కోలుకునే అవకాశం ఉంది.

- లక్ష్మణ్, రైతు, మేడిగడ్డ తండా

యూరియా ద్రావాన్ని పిచికారి చేయాలి



వర్షాలు లేక పంటలు ఎండుముఖం పడుతున్నాయి. రైతులు ఆందోళన చెందకుండా యూరియా ద్రావాన్ని చేనుపై పిచికారి ఏయాలి. దీంతో మొక్కకు పోషకాలు అంది మరో 10 రోజుల పాటు నీటి ఎద్దడిని తట్టుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ దిశగా రైతులు చర్యలు చేపట్టాలి. వర్షాలు కూడా కురిసే అవకాశాలు కన్పిస్తున్నందున రైతులెవరూ ఆధైర్య పడవద్దు.

- అరుణకుమారి, ఏవో, ఆమనగల్లు

తండాలలో మౌలిక వసతుల కల్పనకు వినతి



మండలంలోని అన్ని గిరిజన తండాలలో వౌళిక వసతులు కల్పించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు జర్పుల సూర్య నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ ఆర్.పి.జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా తండాలకు రోడ్లను అబివృద్ధి చేసి రవాణ సౌకర్యం కల్పించాలని, తాగునీటి సమస్యపరిష్కరించాలని తండాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీను నాయక్, చంద్రునాయక్, తిరుపతయ్య శేఖర్ తదితరులు ఉన్నారు. **- (తలకొండపల్లి)**

నేడు జిల్లా స్థాయి నాయిబ్రాహ్మణ సంఘం సమావేశం

ఆమనగల్లు : నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా స్థాయి సమావేశం మంగళవారం పట్టణంలోని వెంకటనర్సింహ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు పెరికేటి యాదయ్య, ఉపాధ్యక్షులు పెరికేటి కోటయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కానుగుల దశరథంలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సిద్దులు, ఉపాధ్యక్షుడు రమేశ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. నాయిబ్రాహ్మణులంతా తరలి రావాలని యాదయ్య, కోటయ్య, దశరథంలు పిలుపు నిచ్చారు. నాయకులు నాగేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



నల్లచెరువు, దిల్‌వార్‌ఖాన్ పల్లి, కోల్‌బాయ్ తండాలో యూత్ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నారు. నల్లచెరువు అధ్యక్షునిగా బోధాసు వెంకటేశ్, ఉపాధ్యాక్షుడు జింకల రాకేశ్, కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొడ్డి వెంకట్ రెడ్డి ,నరేందర్, పల్లె ఈశ్వర్ గౌడ్, నాగేశ్, చందు, సందీప్, యాదయ్య, యాదయ్య, దిల్‌వార్‌ఖాన్‌పల్లి యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా కిరణ్, ఉపాధ్యక్షులు రమేశ్ గౌడ్, కోల్‌బాయి తండా అద్యక్షునిగా పురుషోత్తంరెడ్డి, బోడ్యనాయక్ తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కృష్ణనాయక్‌లను ఎన్నుకున్నారు. శేఖర్‌గౌడ్, యాదయ్య తదితరులు ఉన్నారు. **- (మాడ్గుల)**



కస్తూర్బా పాఠశాల తనిఖీ

కస్తూర్భాగాంధీ పాఠశాలను సోమవారం ఎంపీడీవో శ్రీనివాసాచార్య తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రశ్నలడిగి రాబట్టడం ద్వారా తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు పాటించాలని సూచించారు. నిర్వాహకురాలు గీత, ఉపాధ్యాయినులు ఉన్నారు. **- (తలకొండపల్లి)**

మంత్రికి ఘన స్వాగతం

రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి సోమవారం కడ్తాల మండలం మక్తమాదారం, రేక్య తండాలలో ఘన స్వాగతం లభించింది. వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన మంత్రికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ శ్రేణులు ఎదురేగి బ్యాండ్ వాయిద్యాలతో స్వాగతం పలికారు. తలకొండపల్లి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్‌లు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. **- (కడ్తాల్)**



పంచాయతీ సమావేశంలో సభ్యుల ఆగ్రహం


వినతిపత్రం అందజేస్తున్న వార్డు సభ్యులు

ఆమనగల్లు : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కోటా నిధుల ద్వారా మాడ్గుల రోడ్డులో ముర్తోజుపల్లి గేటు నుంచి ముర్తోజుపల్లికి వరకు కృష్ణాతాగునీటి పైపు లైన్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొని మళ్లీ గ్రామ పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధుల ప్రణాళికల రూపకల్పనలో ఆ పనిని పొందపరచాలనడం ఏమిటని సర్పంచ్ గుర్రం కరుణశ్రీ, ఈఓ శ్రీహరిని పలువురు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నిలదీశారు. ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి పైపులైన్ నిర్మాణం చేపడుతానని ముందుకు వచ్చి ప్రకటించినప్పటికి హడావిడిగా పైపులైన్ నిర్మాణం చేపట్టి తీరా చేసిన పనిని తిరిగి మళ్లీ ఆర్థిక సంఘం నిధుల ప్రణాళికలో పొందుపరచాలనడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం సోమ వారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గుర్రం కరుణశ్రీ అధ్యక్షత నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆదాయ, వ్యయ వివరాలను చదివి సభ్యులకు వినిపించారు. ఒకే పనిని 14వ ఆర్థిక సంఘం ప్రణాళికలు పొందపరుచరాదని, పంచాయితీ నిధులు కూడా అట్టి పనికి చెల్లించరాదని కోరుతూ సమావేశ అనంతరం పలువురు సభ్యులు ఈవో శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. సమావేశంలో సభ్యులు పబ్బు పరమేశ్‌గౌడ్, రాంపాల్, శారద, స్వాతి, నజియా బేగం, అల్లాజి, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

నేతలు స్వార్థ రాజకీయాలు వీడాలి : ఎస్ఎఫ్ఐ



ఆమనగల్లు : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థలం కేటాయించి భవన నిర్మాణం జరిగేలా ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్ కోరారు. కొందరు నేతల స్వార్థ రాజకీయాలతోనే కళాశాల భవనం నిర్మాణం జరుగక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. 17 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన కళాశాలకు నేటికి భవనం నిర్మాణం జరుగకపోవడం స్థానిక ప్రజా ప్రతినిధుల అసమర్థతకు నిదర్శనమన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి కళాశాల భవన నిర్మాణానికి ప్రభుత్వంపై ఒత్తిడికి కార్యాచరణ రూపొందించాలని డిమాండ్‌చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు తమ తమ స్వప్రయోజనాలను వీడి కళాశాల భవన నిర్మాణానికి ఐక్య కార్యాచరణ రూపొందించాలని మహేశ్ కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివశంకర్, ఆమనగల్లు మండల అధ్యక్షుడు ఇమ్మానియేల్, ఎస్ఎఫ్ఐ నాయకులు విప్లవ సుర, చంద్రకుమార్, శివప్రసాద్, శివ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి : సీఐ

మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆధిభట్ల సీఐ గోవిందరెడ్డి అన్నారు. నాదర్‌గుల్ నోబుల్ పీజీ కళాశాల ఆవరణలో సోమవారం హరితహారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

\- ఆధిభట్ల



వ్యాపారాలు నడవక మళ్లీ చౌరస్తాకే

● షెడ్లు, వసతులు కల్పించడంలో అధికారుల వైఫల్యం ● మొదటికొచ్చిన కూరగాయల మార్కెట్ వ్యవహారం



ఇబ్రహీంపట్నం చౌరస్తాలో కొనసాగుతున్న కూరగాయల మార్కెట్



పాత్ పోలీస్ క్వార్టర్ల దగ్గర మార్కెట్ పరిస్థితి ఇది

ఇబ్రహీంపట్నం : 'పట్నం'లో కూరగాయల మార్కెట్ పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. వ్యాపారాలు నడవడం లేదంటూ మంచాల రోడ్డు పాత పోలీస్ క్వార్టర్స్ నుంచి చాలా మంది వ్యాపారులు తిరిగి ఇక్కడ చౌరస్తాకు మకాం మార్చారు. ఇది ఓ రకంగా అధికారులను అయోమయంలో పడేసింది. అప్పట్లో వ్యాపారుల నుంచి వ్యతిరేకత వచ్చినా ఎలాగోలా ఒప్పించి మార్కెట్‌ను తరలించారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

పాతికేళ్లుగా కూరగాయ వ్యాపారులు దాదాపు వంద మంది 'పట్నం' చౌరస్తాలో తడికెలు వేసుకుని విక్రయిస్తూ వచ్చారు. దీనివల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందికరంగా మారింది. అంతేగాక రోడ్డు విస్తరణకు ఆటంకం ఏర్పడింది. దీంతో కూరగాయల మార్కెట్‌ను 2015 నవంబర్ 6న పాత పోలీస్ క్వార్టర్స్‌కు తరలించారు. అప్పట్లో కూరగాయల వ్యాపారులు ససేమిరా అన్నప్పటికీ ఒప్పించి అక్కడ తాత్కాలికంగా తడికెలతో షెడ్లు వేసి 70 మందికి స్థలాలు కేటాయించారు. అక్కడే పర్మినెంట్‌గా షెడ్లువేసి ఇస్తామనీ, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఇతరత్రా వసతులు కల్పిస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. ఏడాదిన్నర దాటినా శాశ్వత షెడ్లను నిర్మించలేదు. అయితే ఇక్కడ మరో సమస్య వచ్చింది. మార్కెట్లో షెడ్లు నిర్మించి ఇస్తామని నగర పంచాయతీ అధికారులు చెప్పినా ఈ స్థలం మార్కెట్ కమిటీది కావడంతో ఒక నిర్ణయానికి రాలేకపోయారు. కాగా కొందరు పూలు, పండ్ల వ్యాపారులు చౌరస్తా దగ్గరే ఉండి వ్యాపారాలు నిర్వహిస్తూ వచ్చారు. చౌరస్తాకు సమీపంలో టౌన్ లోపలికి వెళ్లే దారిలో కొందరు కూరగాయల వ్యాపారులు కూడా విక్రయాలు మొదలు పెట్టారు. దీంతో పాత పోలీస్ క్వార్టర్స్‌కు జనం రావడం తగ్గిపోయింది. ఏదైనా అందరూ ఒకేచోట విక్రయాలు జరిపితే నాలుగు అడుగులు దూరమైనా జనం కొనుగోళ్లు చేస్తారేగాని దగ్గర్లో వదిలి దూరం వెళ్లడమనేది ఉండదు. దీంతో పాత పోలీస్‌క్వార్టర్ల దగ్గర వ్యాపారాలు నడవలేదు. ఒక్కొక్కరు తిరిగి చౌరస్తాకు చేరారు. 70 మంది వ్యాపారుల్లో 50 మందికిపైగా ఇక్కడకు వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీంతో చౌరస్తా విస్తరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఏదైమైనా ఇక్కడ అధికారుల ఉదాసీనత వల్లే మళ్లీ మొదటికి తెచ్చిందని చెప్పవచ్చు.

అప్పులపాలయ్యాం..
తేరేటి నిర్మల, కూరగాయల వ్యాపారి



పాత పోలీస్ క్వార్టర్లకు మారిన తర్వాత కూరగాయలు అమ్ముడుపోక అప్పులపాలయ్యాం. కనీసం రోజుకు రూ. 100 కూడా కూలీ గిట్టుబాటు కావడవ లేదు. కూరగాయలు రెండు మూడు రోజులు నిల్వచేసే పరిస్థితి లేదాయె. అందుకే తిరిగి చౌరస్తాకు మారాం.

ఇక్కడే వ్యాపారాలు చేసుకుంటం..
బాలచందర్, వ్యాపారి



ఇక్కడే చౌరస్తాలో కొంత కాలం కూరగాయలు అమ్ముకుంటం. రెండేళ్లుగా ఫైనాన్స్‌లో వడ్డీలు కట్టలేకపోతున్నం. జనం తిరిగే చోటనే వ్యాపారాలు నడుస్తవాయె. కొదరిక్కడ.. కొందరక్కడ అనే సరికి ఆగమైనం.

ఎక్కడో ఓ చోట అమ్ముకోనీయుండ్రి
సత్యమ్మ, కూరగాయల వ్యాపారి



ఎక్కడో ఓ చోట కూరగాయలు అమ్ముకోనీయాలె. ఇక్కడ నుంచి పంపే ఆగం జేసింండ్రు. అక్కడ షెడ్లు కట్టిస్తమని ఏవేవో చెప్పిండ్రు. ఏది కట్టియ్యలే. అక్కడ పందులు, ఓ దిక్కు మురుగు మిదికెళ్లి కొనేటోళ్లురాక తీవ్రంగా నష్టపోయినం.



మొక్క నాటుతున్న జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ భీమా

రోగులకు మెరుగైన సేవలందించాలి
జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ భీమా

యాచారం : రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ భీమా వైద్యులకు సూచించారు. సోమవారం ఆయన యాచారం ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను కలిసి వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా చూడాలని సిబ్బందికిసూచించారు. రాష్ట్ర ప్రభుత్వ హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగ తీసుకుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

'కుక్కల బెడదను నివారించాలని వినతి'



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మంచాల : గ్రామాల్లో కుక్కల బెడదను నివారించాలని చిత్తాపూర్‌కు చెందిన బీజేపీ నాయకులు సోమవారం అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిత్తాపూర్‌కు చెందిన గౌర శ్రీశైలంకు చెందిన గొర్రెలమందపై ఆదివారం రాత్రి కుక్కలు దాడిచేసి 15 మూగజీవాలను చంపేశాయి. దీనిపై బీజేపీ నాయకులు స్పందిస్తూ ఇటీవలి కాలంలో గ్రామాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తూ గొర్రెలకాపరులకు తీవ్రనష్టం చేకూరుస్తున్నాయన్నారు. యంత్రాంగం సత్వరమే స్పందించి ఎంసీహెచ్ సిబ్బందిని పిలిపించి కుక్కలను నివారించాలని కోరారు. ఈ మేరకు ఎంపీడీవో నాగమణి, వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య, ఈవోఆర్డీ మధుసూదనాచారిలకు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్యనారాయణ చారి, రఘుపతి, స్వామి, శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్ష

యాచారం : దళిత వర్గీకరణ చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న రిలే నిరాహర దీక్ష సోమవారం నాటికి 12వ రోజుకు చేరింది. సోమవారం బాలసంతలో పాటలు పాడుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. తమ డిమాండ్‌ను కేంద్రం ఆమోదించే వరకు ఆందోళన చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి జంగయ్య, నాయకులు బోడ ముత్యాలు చెప్పారు. దీక్షలో గణేష్, శంకర్, రాములు, శ్రీకాంత్, రాజు, వంశీ, మహేష్ కూర్చున్నారు.



దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలి...

మంచాల : ఎల్లమ్మతండాలో నిల్వఉన్న రేషన్ బియ్యాన్ని పేదలకు పంపిణీ చేయాలని లంబాడి విద్యార్థి సేన నియోజకవర్గ అధ్యక్షుడు సపావట్ దేవ్‌రాం అధికారులను కోరారు. మిషన్ పనిచేయలేదనే సాకుతో రేషన్ డీలర్ గ్రామంలో పంపిణీ చేయాల్సిన 30 క్వింటాళ్ల బియ్యాన్ని నిల్వ ఉంచాడని తెలిపారు. దీంతో ఈ నెల 400 మంది పేదలకు బియ్యం అందలేదని తెలిపాడు. రెవెన్యూ అధికారులు సత్వరమే స్పందించి నిల్వ ఉంచిన బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయలని కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ సుచరితను కలిసి వినతిపత్రం అందజేశారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న లంబాడి యువ సేన ప్రతినిధి

'ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి'

ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, బుగ్గ రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని విద్యాశాఖమంత్రి కడియం శ్రీహరి హామీ ఇచ్చినా నేటికి అమలులోకి తీసుకురాలేదని ఆవేదన వ్యకం చేశారు. కళాశాలల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దయాకర్, విజయ్, శ్రీకాంత్, జీవన్, ప్రపాద్ పాల్గొన్నారు.



సంతకాల సేకరణ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేడు కా. కృష్ణమూర్తి స్మారక భవన్ ప్రారంభం

మంచాల : నేడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కా. కృష్ణమూర్తి పేరిట మంచాలలో నిర్మించిన స్మారక భవన్ ప్రారంభానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పి.మధు, మల్లు స్వరాజ్యం రానున్నారని ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు సంజీవ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న సభకు పార్టీశ్రేణులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

'ప్రభుత్వాల వైఫల్యంతోనే రైతుల ఆత్మహత్యలు'

● రంగాపూర్‌నుంచి 'పట్నం' వరకు పాదయాత్ర



మాట్లాడుతున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వాల వైఫల్యంతోనే రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు భరోసా ఇవ్వండలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయంటూ ఆయన ఆరోపించారు. రైతలు ఆత్మహత్యల నివారణకుగాను ఆగస్టు 2న మంచాల మండలం రంగాపూర్ నుండి ఇబ్రహీంపట్నం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పాదయాత్రకు సంబందించి సోమవారం ఇబ్రహీంపట్నంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. రంగాపూర్‌లో మోహనాచారి సరిత దంపతులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ కలిచివేసిందని అందుకే అక్కడ నుంచి పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇప్పటికి 3700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునా్నరని ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నీయకపోవడంతోనే ఈ ఆత్మహత్యలు కొనసాగుతున్నాయంటూ ఆయన విమర్శలు చేశారు. మంత్రులు, అధికారులు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదని అలాంటప్పుడు వీరికి భరోసా ఇచ్చేదెవరంటూ ఆయన ప్రశ్నించారు. కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు మార్కెట్లో విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నాయని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు నష్టాల్లో ఉన్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయరంగం ప్రాధాన్యత తెలుసుకోకుండా రైతుల పట్ల ఈ ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నాయని విమర్శలు చేశారు. రైతులకు భరోసా కల్పించడానికి ఒక హెల్ప్ లైన్ పెట్టాలని దీనికి రెండు వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు మోహన్‌రాజ్, చెన్నూరు శ్రీనివాసులు, పెండ్యాల మధుసూదనాచారి, లలిత పాల్గొన్నారు.

ధైర్యం ఉంటే జూపల్లిని అడ్డుకొని చూడు..



విలేకరులతో మాట్లాడుతున్న జైపాల్ యాదవ్

ఆమనగల్లు : ధైర్యం ఉంటే మంత్రి జూపల్లి కృష్ణారావును కల్వకుర్తికి రాకుండా అడ్డుకొని చూడాలని మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే చల్లా వంశీచద్‌రెడ్డికి సవాల్ విసిరారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, సాగునీటి కల్పన కోసం ప్రభుత్వం, మంత్రి జూపల్లి కృషిచేస్తుంటే ఎమ్మెల్యే వంశీ విమర్శలు చేయడమే కల్వకుర్తిలో మంత్రి జూపల్లిని అడుగు పెట్టనివ్వబోమని చౌకబారు ప్రకటనలు చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కల్వకుర్తి నీ జాగీర్ కాదని , ఎవరిని ఎవరు అడ్డుకుంటారో ప్రజలే నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు. కడ్తాల మండలం మక్తమాదారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ ప్రచారం కోసం షోపుటప్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకొంటున్న ఎమ్మెల్యే వంశీ స్థాయిని మించి విమర్శలు , ఆరోపణలు చేయడం వీడకపోతే అబాసు పాలు కాక తప్పదన్నారు. తన స్వగ్రామమైన చల్లంపల్లికి జైపాల్ యాదవ్ ఏమి చేయలేదని ఎమ్మెల్యే ఆరోపణలు చేయడం ఆయన రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా పనిచేసిన తాను చరిత్ర లోఎన్నడు లేనివిదంగా 2వేల కోట్లతో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించానని , తన గ్రామానికి కోట్లాది రూపాయల పనులు సాదించి ప్రజలకు ఇబ్బందులు తీర్చానన్నారు. తాను చల్లంపల్లికి ఏమి చేయలేదని పేర్కొంటున్న వంశీ బహిరంగ చర్చకు సిద్దమా అని జైపాల్ యాదవ్ సవాల్ విసిరారు. కల్వకుర్తి నియోజకవర్గానికి కెఎల్‌ఐ ద్వారా సెప్టెంబర్ చివరి నాటికి సాగునీరందిస్తామని చెప్పారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని 1..30 లక్షల ఏకరాలకు సాగునీరందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే విపక్షాలు అడ్డుకునేందుకు ఎత్తుగడలు సాగిస్తుందని జైపాల్‌యాదవ్ మండిపడ్డారు.

ఇప్పట్లో లేనట్టే..

- గులాబీ నేతల్లో గుబులు
- నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం మౌనం
- ఈ సారికి జరిగే అవకాశాలు లేనట్లే
- సూత్రప్రాయంగా వెల్లడించడంతో గుబులు
- సిట్టింగ్‌లందరికీ టిక్కెట్ దక్కేనా?
- ఆందోళనలో ఫిరాయింపుదారులు
- ప్రతి నియోజకవర్గంలోనూ టిక్కెట్ కోసం పోటీ
- పనితీరు ఆధారంగానే టిక్కెట్

నియోజకవర్గాల పునర్విభజనపై గంపెడాశలు పెట్టుకున్న గులాబీ నేతలకు ఇప్పుడు టెన్షన్ పట్టుకుంది. ఈ సారికి నియోజకవర్గాల పునర్విభజన లేనట్లేనని కేంద్రం నుంచి సంకేతాలు అందడంతో అధికార పార్టీ నేతల్లో అలజడి మొదలైంది.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో అత్యధికంగా అధికార పార్టీలోకి ఫిరాయింపులు ఉమ్మడి జిల్లాలో జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందిన టీడీపీతో పాటు కాంగ్రెస్ నుంచి కూడా భారీగా టీఆర్‌ఎస్‌లోకి వలసలు జరిగాయి. జిల్లాలో 14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఇందులో నాలుగు స్థానాల్లో మాత్రమే టీఆర్‌ఎస్ విజయం సాధించింది. మిగిలిన వాటిలో టీడీపీ మిత్రపక్షమైన బీజేపీ కలిపి 8 స్థానాలు, కాంగ్రెస్ రెండుస్థానాల్లో విజయం సాధించాయి. ఇందులో టీడీపీనే ఏడు స్థానాలు కైవసం చేసుకుంది. కానీ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉమ్మడి జిల్లాలో రాజకీయ పరిస్థితుల మారిపోయాయి. అధికార టీఆర్‌ఎస్‌లో భారీగా వలసలు వచ్చాయి. అధికార టీఆర్‌ఎస్ పార్టీ వేగంగా పావులు కదిపి ప్రతిపక్షాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఏడుగురు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకుంది. ఇందులో టీడీపీ నుంచి ఏకంగా ఆరుగురు ఎమ్మెల్యేలు టీఆర్‌ఎస్‌లో చేరిపోయారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఇద్దరిలో ఒకరు టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో నాలుగు స్థానాలు మాత్రమే గెలుచుకున్న టీఆర్‌ఎస్ ఇపుడు తన బలాన్ని అనూహ్యంగా 11 స్థానాలకు పెంచుకుంది. అలాగే టీడీపీ నుంచి మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన సీహెచ్ మల్లారెడ్డి కూడా తరువాత టీఆర్‌ఎస్‌లో చేరిపోయారు. వాస్తవానికి వీరంతా కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ భరోసాతోనే టీఆర్‌ఎస్‌లో చేరారు. అయితే నియోజకవర్గంలో ఉన్న సీనియర్ టీఆర్‌ఎస్ నేతలు ఈ చేరికలపై అసంతృప్తికి లోనయ్యారు. గత ఎన్నికల్లో పార్టీ తరుపున భారీగా డబ్బు ఖర్చుపెట్టి పోటీ చేసి ఒటమికి గురైన నేతలతో పాటు సీనియర్ల నేతలంతా ఆందోళన చెందారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత శివార్లలో సీట్లు గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నందున అందరికీ అవకాశాలు ఉంటాయని ఎవరూ అసంతృప్తి చెందవద్దని సీనియర్లకు పార్టీ నాయకత్వం బుజ్జగించింది. అలాగే తమ పార్టీలో చేరిన ఫిరాయింపుదారులకు కూడా ఇదేరకమైన హామీ ఇచ్చింది. సిట్టింగ్‌లందరికీ టిక్కెట్లు ఇస్తామని చెప్పడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా సంతోషంగానే ఉన్నారు. అయితే కొన్నాళ్లుకు సీఎం కేసీఆర్ తమ ఎమ్మెల్యేల పనితీరుపై తరుచూ సర్వేలు నిర్వహించడంతో పాటు వాటిని బయటకు విడుదల చేసి సమీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు ఎమ్మెల్యేలు లోలోపల భయడుతూనే ఉన్నారు.

అన్ని నియోజకవర్గాల్లో ఇబ్బందులే..

నియోజకవర్గాల పునర్విభజన జరగకుంటే వచ్చే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీకి కష్టాలే ఉంటాయి. గడిచిన రెండేళ్లుగా ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేసేందుకు ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించింది. కేవలం అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందనే భావనతోనే అవసరానికి మించి టీడీపీ, కాంగ్రెస్ నేతలను తమ పార్టీలో చేర్చుకుంది. దీంతో ఇపుడు ప్రతి నియోజకవర్గంలో సీనియర్లు, కొత్తగా వచ్చిన నేతల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల వరకు చూద్దాం అనేధోరణితో కొందరు సీనియర్లు ఉన్నారు. తరుచూ ఈ అసంతృప్తి నేతలు ఏదో చోట సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఈ విషయం తెలిసి పార్టీ అధినాయకత్వం కొందరిని మందలించడంతో రహస్య సమావేశాలకు కొంత బ్రేక్‌పడింది. కానీ దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ కొత్తగా పార్టీలో చేరిన వారికి పాత నాయకులకు పొసగడం లేదు. ఎన్నికల్లో టిక్కెట్ దక్కని వారంతా రెబల్స్‌గా మారే ప్రమాదం ఉండడంతో పార్టీ నాయకత్వం కూడా కొంత ఆందోళనతో ఉంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఎక్కువ మందికి అవకాశాలు కల్పించవచ్చని తద్వారా అసంతృప్తి లేకుండా చేయవచ్చని అధికార పార్టీ భావించింది. అయితే ఇపుడు నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు లేవని సంకేతాలు



రావడంతో పార్టీ నేతల్లో టెన్షన్ పట్టుకుంది. వచ్చే ఎన్నికల్లో తమకు టిక్కెట్లు దక్కుతుందా.? లేదా అనే అనునాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు చేవెళ్ల అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ తరుపున ఎన్నికైన యాదయ్య టీఆర్‌ఎస్‌లో చేరారు. అయితే టీఆర్‌ఎస్ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అప్పటి నుంచి స్తబ్ధతగా ఉన్నారు. రత్నంను బుజ్జగించేందుకు పార్టీ నాయకత్వం వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టిక్కెట్ ఇస్తామని భరోసా ఇచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతాయని అపుడు అవకాశం కల్పిస్తామని చెప్పారు. కానీ ఆయన మాత్రం నారాజ్‌గానే ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరగకుంటే ఇక్కడ ఎవరికి టిక్కెట్ దక్కుతుందనేది పార్టీలో చర్చ జరుగుతుంది. ఇక మహేశ్వరం నియోజకవర్గంలో టీడీపీ నుంచి గెలిచిన తీగల కృష్ణారెడ్డి టీఆర్‌ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే అక్కడ ఉన్న టీఆర్‌ఎస్ సీనియర్లు కొత్త మనోహర్‌రెడ్డి, పాండురంగారెడ్డి కూడా టిక్కెట్ ఆశిస్తున్నారు. అలాగే ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో టీడీపీ నుంచి గెలుపొందిన మంచిరెడ్డి కిషన్

రెడ్డి తరువాత టీఆర్‌ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. అయితే ఇక్కడ కూడా సీనియర్లు చంద్రశేఖర్‌రెడ్డి మరికొందరు టిక్కెట్ ఆశిస్తున్నారు. రాజేంద్రనగర్ నుంచి టీడీపీ నుంచి ఎన్నికైన ప్రకాష్‌గౌడ్ కూడా టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక్కడ నుంచి వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ నుంచి బరిలో దిగేందుకు శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, గతంలో ఇక్కడ నుంచి టీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన స్వర్ణలతతో జాటు పార్టీ నేతలు జ్ఞానేశ్వర్ తదితరులు టిక్కెట్ ఆశిస్తున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి టీడీపీ నుంచి గెలుపొందిన అరికెపూడి గాంధీ టీఆర్‌ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే ఈ స్థానం నుంచి కూడా కొందరు సీనియర్లు టిక్కెట్ ఆశిస్తున్నారు. ఇందులో గత ఎన్నికల్లో పార్టీ తరుపున పోటీ చేసి ఓడిన శంకర్‌గౌడ్‌తో పాటు గ్రేటర్ ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌లో చేరిన బండి రమేష్ తదితరులు ఇక్కడ టిక్కెట్ కోరుతున్నారు. ఇక కుత్బుల్లాపూర్ నుంచి టీడీపీ నుంచి ఎన్నికైన వివేక్ కూడా టీఆర్‌ఎస్‌లో చేరారు. ఇక్కడ కూడా సీనియర్లు కొందరు టిక్కెట్ ఆశిస్తున్నారు. వీరిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో పాటు గతంలో ఇక్కడ నుంచి పోటీ చేసి ఓడిన హన్మంతరెడ్డి, కేఎం ప్రతాప్ కూడా ఉన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ తరుపున గెలుపొందిన మాదవరం కృష్ణారావు అనంతరం టీఆర్‌ఎస్‌లో చేరారు. కానీ వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీఆర్‌ఎస్ తరుపున బరిలో దిగేందుకు పలువురు పోటీ పడుతున్నారు. గతంలో ఇక్కడ పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయిన గొట్టిముక్కల పద్మారావుతో పాటు నర్సింహాయాదవ్ మరి కొందరు పోటీకి సిద్దమవుతున్నారు. అంతేకాదు టీఆర్‌ఎస్ విజయం సాధించిన తాండూరు, వికారాబాద్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో కూడా టిక్కెట్ల కోసం పోటీ నెలకొంది.

● పనితీరు ఆధారంగానే టిక్కెట్లు..

వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లు అందరికీ టిక్కెట్లు ఇచ్చే అవకాశాలు తక్కువేనని చెప్పాలి. పనితీరు ఆధారంగానే టిక్కెట్లు ఇచ్చే యోచనలో టీఆర్‌ఎస్ అధినాయకత్వం ఉంది. ఇందులో భాగంగానే సీఎం కేసీఆర్ తరుచూ ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు నేతల పనితీరు కొంత మెరుగపడింది. గడిచిన మూడు నెలలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఇపుడు నియోజకవర్గాల పునర్విభజన కూడా ఉండదని దాదాపు తేలడంతో వీరిలో ఎక్కువ మందికి, ముఖ్యంగా ఫిరాయింపుదారుల్లో భయంపట్టుకుంది. తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు కష్టపడుతున్నారు.

అట్టహాసంగా అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం

నందిగామ: నందిగామ మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల సింబాయిసిస్ విశ్వవిద్యాలయంలో సోమవారం అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికన్ కాన్సిలేట్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ డొనాల్డ్ ఎఫ్ ములిగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింబాయిసిస్ యూనివర్సిటీలో విద్య బాగుందని, విద్యార్థులు ఉన్నతస్థితికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు రవికుమార్ జైన్, అలీబేగ్, రవీంద్రమోదీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అమెరికన్ కాన్సిలేట్ ఆఫ్ హైదరాబాద్ చీఫ్ డొనాల్డ్ ఎఫ్ ములిగన్

'సమస్యలను పరిష్కారంలో విఫలం'

కందుకూరు : విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల విజేందర్ ఆరోపించారు. సోమవారం మండలపరిధిలోని నేదునూరు గ్రామంలోని తెలంగాణ మోడల్‌స్కూల్‌ను ఆ సంఘం మండల శాఖ అధ్యక్షుడు డి.శ్రీకాంత్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దీంతో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎండి జైన్, గోవర్ధన్‌రెడ్డి, కె.వసీందర్, కె.సాయి, ప్రసాద్, నవీన్, టౌన్ అధ్యక్షుడు వరికుప్పల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే సర్కార్ లక్ష్యం : ఎమ్మెల్యే

మహేశ్వరం : రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పాటుపడటమే సర్కార్ లక్ష్యమని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రావిరాల గ్రామంలో సర్పంచ్ జల్లల లక్ష్మయ్యతో కలిసి కృష్ణావాటర్ సరఫరాను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని పాఠశాల ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం చేపట్టిన అభివృద్ధే ఈనాడు ప్రజలను టీఆర్ఎస్‌వైపు మొగ్గు చూపేలా చేసిందన్నారు. అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణరాష్ట్ర సాధన దిశగా కేసీఆర్ ముందుకు వెళ్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి పర్చేందుకు అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మే యోచనలో లేరన్నారు. అధికార దాహంతో కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేసినా రానున్న ఎన్నికల్లో మళ్లీ టీఆర్ఎస్‌దే విజయమన్నారు. మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు , మన్సాన్‌పల్లి, ఘట్టుపల్లి, మంఖాల్ గ్రామాల్లో డబుల్‌బెడ్ రూంలు నిర్మించేందుకు కావాల్సిన భూముల్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రావిరాల గ్రామ సర్పంచ్ జల్లెల లక్ష్మయ్య, ఎంపిటిసీలు లింగం సురేష్, మునగని రాజు, ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, తహసీల్దార్ తెన్నెళి, ఎండివో బి. నీరజ, ఎంఇవో . కృష్ణ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మగళ్ల చంద్రయ్య, కూన యాదయ్యలక్ష్మినర్సహ్మారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కాకి కుమార్, సర్పంచ్ ఎస్. ఆనందం, శ్రీనువాస్, ఎలగొండ పద్మ పాల్గొన్నారు.


కృష్ణా వాటర్ సరఫరాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

'సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగంచేసుకోవాలి'

కందుకూరు : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధులను సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట ఎమ్మెల్యే, బీజేపీ శాసన సభాపక్ష నేత గంగాపురం కిషన్‌రెడ్డి కోరారు. మండలపరిధిలోని కటికపల్లి గ్రామానికి చెందిన బుడ్డోళ్ల లక్ష్మినారాయణగౌడ్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, ఎంపీపీ అశోక్‌గౌడ్‌లతో కలిసి సోమవారం నగరంలో తన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కొంతకాలంగా లక్ష్మినారాయణగౌడ్ అనారోగ్యానికి గురయ్యాడని, అతనికి రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలైందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లచ్చిరెడ్డి, ఇ.దేవేందర్‌రెడ్డి, బుడ్డోళ్ల దేవేందర్‌గౌడ్, కొంతం జంగారెడ్డి, రమేష్‌గౌడ్, సుధాకర్ పాల్గొన్నారు.


చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

దళితులపై దాడులు అమానుషం : జడ్పీటీసీ

కందుకూరు : మంత్రి కేటీఆర్ నియోజకవర్గంలో దళితులపై దాడులు చేయడం అమానుషమని జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి ఆరోపించారు. సోమవారం సిరిసిల్ల నియోజకవర్గపరిధిలోని నేరెల్ల గ్రామాన్ని సందర్శించిన లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమారి వెంట మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎస్.వెంకట్‌రాంరెడ్డితో కలిసి బాధితులను పరామర్శించిన సందర్భంగా మాట్లాడారు. రోడ్డుప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబసభ్యులు నిరసన తెలు పుతుంటే.. ఇసుకమాఫియా వారిపై అమానుషంగా దాడులకు పాల్పడడం విడ్డూరంగా ఉందన్నారు. దీనికి ప్రభుత్వం ఇసుక మాఫియాకు వత్తాసు పలికి రైతులు, దళితులపై అక్రమకేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమన్నారు.


దళితులతో జడ్పీటీసీ జంగారెడ్డి

ప్రభుత్వ కార్యాలయాల తరలింపునకు నిరసనగా ధర్నా

మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు కందుకూరు మండలానికి తరలివెళ్తున్నా ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పట్టించుకోవడంలేదని ఎంపీపీ స్నేహసురేష్, వైస్ఎంపీపీ మునగపాటిస్వప్ననవీన్‌ల ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహేశ్వరంలో ఆందోళన చేపట్టారు. 2008 నుంచి మహేశ్వరంలో ఉన్న 104 సేవా కేంద్రాన్ని, వాహనాన్ని సోమవారం కందుకూరుకు తరలిస్తుండగా వాహనం టైర్లలోని గాలి తీసి విపక్షాల నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ఎం. శివమూర్తి, పోతర్ల సుదర్శన్‌యాదవ్‌లు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రమేయంతోనే మహేశ్వరం రావాల్సిన కార్యాలయాలు కందుకూరు వెళ్తున్నాయని ఆరోపించారు. కొత్త కార్యాలయాలు మహేశ్వరం రాకపోగా ఉన్న 104 కేంద్రాన్ని తరలించే యత్నం చేయడం ప్రజావ్యతిరేక ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమన్నారు. మహేశ్వరం నుండి ఒక్క ప్రభుత్వ కార్యాలయం కందుకూరుకు తరలించినా అఖిల పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేయక తప్పదని వారు హెచ్చరించారు. 104 వాహనాన్ని అడ్డుకోవడంతో సంబంధిత డీఎంవో సంతోష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో హజీమ్, హెచ్ఇవో సిరాజుద్దీన్ మహేశ్వరం చేరుకొని 104 సేవా కేంద్రాన్ని మహేశ్వరంలోనే కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో శ్రీ శివగంగ ఆలయకమిటీ మాజీ మండలాధ్యక్షుడు మునగపాటినవీన్, ఎంపిటిసీల ఫోరం మండలాధ్యక్షుడు ఎస్. శ్రీశైలం, బీజేపీ నాయకులు టి. నాగేశ్వర్, టి. ప్రకాష్, కె.రాములు, ఎ.బిక్షపతి, అంజయ్య, మహేందర్‌రెడ్డి, ఎ.కుమార్, కె.చంద్రయ్య, రాఘవేందర్, విజయ్ పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న నాయకులు

రెండో సోమవార శ్రావణమాస ప్రత్యేక పూజలు

మహేశ్వరం : మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరాలయంలో శ్రావణమాస ప్రత్యేకపూజలు రెండో సోమవారం ఘనంగా జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో హాజరై ఆలయంలో రుద్రాభిశేకాలు, అర్చనలు, ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మ న్ కాకి కుమార్ మాట్లాడుతూ.. భక్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధిపర్చనున్నట్లు తెలిపారు.


పూజలు చేస్తున్న భక్తులు

'అన్నిబస్తీలకు కృష్ణాజలాలు సరఫరా చేయాలి'

శంషాబాద్ : మండలకేంద్రం శంషాబాద్‌లోని అన్నిబస్తీలకు కృష్ణాజలాలు అందించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ ఆర్. సిద్దేశ్వర్ హైదరాబాద్ మెట్రోవాటర్‌సప్లై సివరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) ఎండీ దానకిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. శంషాబాద్‌లో కృష్ణాజలాలు సరఫరా అయ్యే గ్రామకంఠం నుంచి అన్నిబస్తీలకు నీరు అందించాలనే ఉద్దేశంతో జాతీయ రహదారి అవతలి వైపు పంచాయతీ నిధులతో ప్రత్యేకంగా పైపులైను వేయించడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు సరఫరా అయ్యే కృష్ణాజలాలు అన్ని బస్తీలకు సరిపోవడం లేదని, అందుకోసం మరిన్ని జలాలు విడుదల చేయాలని విన్నవించినట్లు ఆయన తెలిపారు. దానికి ఎండీ. దానకిషోర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

మౌంట్‌ఎల్‌బ్రాస్ శిఖరం అధిరోహించిన విద్యార్థులకు

ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం

శంషాబాద్ : రష్యాలోని మౌంట్‌ఎల్‌బ్రాస్ శిఖరాన్ని అధిరోహించిన ఇద్దరి విద్యార్థులకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సోమవారం ఘనస్వాగతం లభించింది. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముడావత్ పూర్ణ, సంధ్య ఇబ్రహీంపట్నంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరిరువురు జులై 24న మౌంట్ ఎల్‌బ్రాల్ శిఖరాన్ని ఎక్కడం ఆరంభించి 27న అధిరోహించారు. విద్యార్థులు ఇద్దరు ఈరోజు రష్యా నుంచి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. వీరికి తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతోపాటు వారి కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు.

ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్

మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రారంభం

శంషాబాద్ : రైతులకు అన్నివిధాలుగా సహాయం అందజేయడం కోసం శంషాబాద్‌లో ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవల ప్‌మెంట్ మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రారంభించినట్లు ఆ సంస్థ చైర్మన్ రామదాసప్ప నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకరి కోసం అందరు.. అందరి కోసం ఒకరు.. అనే సహకార స్ఫూర్తితో సామాజిక స్పృహతో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థగా ఏర్పడిన ముద్ర అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీలో సంవత్సర ప్రాథమిక సభ్యత్వం 100 రూపాయలుంటుందని తెలిపారు. ఒక షేర్ సుమారు రూ.500 చెల్లించి సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. సంస్థ లాభాల్లో భాగంగా ఈ షేర్‌కు తగిన ఆదాయం పొందవచ్చన్నారు. పైగా నిబంధనల మేరకు మున్ముందు సీనియారిటీ ఇతర అవసరాలను బట్టి రకరకాల రుణాలు పొందడానికి సైతం అవకాశం ఉంటుందన్నారు. చిరువ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి, ఉన్నవాటిని అభివృద్ధి చేసుకోవడానికి భవిష్యత్తులో ఈ సంస్థ నుంచి తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీఈవో ఏవీ. శ్రీనివాస్, డైరెక్టర్లు చంద్రశేఖర్, జైపాల్‌రెడ్డి, చంద్రనాయక్, హరిలాల్‌నాయక్, బ్రాంచ్ మేనేజర్ ఎన్. అంజయ్య, పెరుమల్లజంగయ్య, రాములు, సత్తయ్య, విఠలయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.


పూజా కార్యక్రమాల్లో చైర్మన్

'నాటిన మొక్కలు వృక్షాలయ్యేవరకు కాపాడాలి'

కందుకూరు : నాటిన మొక్కలు వృక్షాలయ్యేవరకు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని దాసర్లపల్లి ఎంపీటీసీ టి.ఇందిర సూచించారు. సోమవారం దాసర్లపల్లి గ్రామానికి చెందిన తాండ్ర పెద్ద బాలయ్య వర్ధంతిని పురస్కరించుకొని మాజీ సర్పంచ్ టి. దేవేందర్‌తో కలిసి అనుబంధ గ్రామం పెద్దమ్మతండాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పండ్లను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ

నేటినుంచి 12వరకు రెవెన్యూ సదస్సులు

కందుకూరు : గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి నేటి నుంచి 12వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పి.శ్రీవత్సకుమార్ తెలిపారు. మంగళవారం పంజగూడ, గుమ్మడవెల్లి, మాదాపురం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2న లేమూరు, తిమ్మాపురం, 3న అన్నోజిగూడ, తిమ్మాయిపల్లి, మీర్ఖాన్‌పేట, 4న జైత్వారం(ఖాల్సా)జైత్వారం(మక్తా)బాచుపల్లి, పెరుగుగూడ, గ్రామాల్లో జరుపబడును. 5న కందుకూరు, మహ్మద్‌నగర్, దెబ్బడగూడ, 8న రాచులూరు, గూడూరు, 9న కొత్తూరు, గఫూర్‌నగర్, పులిమామిడి, 10న ముచ్చర్ల, సార్లరావులపల్లి, దాసర్లపల్లి, 11న ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, 12న నేదునూరు, అల్లీకాన్‌పల్లి, అక్కర్ల రెవెన్యూ గ్రామాల్లోను సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'లబ్ధిదారులకు రేషన్‌బియ్యం ఇవ్వాలి'

కొందుర్గు: రేషన్‌షాపుల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేయడం వల్ల చాలామంది లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందలేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.భూపాల చారి అన్నారు. సోమవారం జిల్లేడ్ - చౌదరిగూడ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈనెలలోనే ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల రోజుకు కొద్ది మంది లబ్ధిదారులకు మాత్రమే బియ్యం అందాయని, మిగతా వారికి అందలేదని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోనేరి శ్రీనివాస్, కుర్మయ్య, అంజనేయులు, నవీన్‌రెడ్డి, అనిల్, రామకృష్ణ, సాగర్, యాదయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'ఆరోపణలో మానుకోవాలి'

కొత్తూర్: వారం రోజులుగా కొత్తూర్ జడ్పీటీసీ సభ్యుడు, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల జడ్పీ వైస్‌చైర్మన్ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, దళిత నాయకులు హితవు పలికారు. పోలీసుల విచా రణలో నవీన్‌కుమార్‌రెడ్డి పేరు లేకపోతే బహిరంగ క్షమాపణకు సిద్ధం కావాలని సవాలు విసిరారు. సమా వేశంలో నాయకులు తుప్పర రవి, మెడి దర్శన్, గణేష్, శివచారి, రాములు, శేఖర్, రాజు, అంజనేయలున్నారు.

నవీన్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

● ప్రజాసంఘాల డిమాండ్

షాద్‌నగర్‌అర్బన్: నందిగామ మండలం పరిధిలోని మొదళ్లగూడ గ్రామానికి చెందిన సిద్దే శ్వర్‌పై దాడికి కారకుడైన కొత్తూర్ జడ్పీటీసీ సభ్యుడు, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల జడ్పీ వైస్‌చైర్మన్ నాగర్‌కుంట నవీన్‌కు మార్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ పట్టణంలో దళిత సంఘాల నాయకులు సోమవారం ఆందోళనకు దిగారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం పలు సంఘాల నాయకులు సమా వేశం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ర్యాలీగా ఏసీపీ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీపీ శ్రీనివాస్ నాలుగు రోజుల్లో విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా నవీన్‌రెడ్డి గ్రామంలోని నిరుపేదల భూములు లాక్కుంటూ



ఏసీపీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

అరాచకాలు సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.రాజు, సమత పార్టీ రాష్ట్ర నాయకుడు సంఘమేశ్వర్, సీఐ టీయూ నాయకుడు బీసా సాయిబాబా, ఎమ్మార్పీ ఎస్ నాయకుడు ఎర్రోల జగన్, ఎస్ఎఫ్ఐ నాయ కుడు ప్రశాంత్, గిరిజన సంఘం నాయకుడు ఈశ్వర్, నాయకులు చిట్టిబాబు, శంకర్‌రావు, ఆశోక్, జనిగె శ్రీశైలం, యాదగిరి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

కేశంపేట: ఎక్లాస్‌ఖా న్‌పేట గ్రామానికి చెందిన రైతులు శివకు మార్, అలివేలుకు సోమ వారం గ్రామసర్పంచ్ రవీందర్‌యాదవ్ ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన శివకుమార్, అలివేలుకు 36వేలు, 20వేల రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో దండె రాంచం ద్రయ్య, అంజయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



చెక్కును అందజేస్తున్న సర్పంచ్

శరవేగంగా దేవాలయ పునఃనిర్మాణ పనులు

కొందుర్గు: మండల కేంద్రంలోని పోచమ్మ దేవత దేవాలయ పునఃని ర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. పాత విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు రాజేష్ పటేల్, గ్రామస్తులు లక్ష్మయ్యగౌడ్, శ్రీనివాస్, యాదగిరి తెలి పారు. ఆగస్టు 2వ తేదీన అమ్మవారి విగ్రహ ఊరేగింపు, 4న ఉదయం 8 గంటలకు అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన, సాయంత్రం బోనాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ఆర్ఎస్ఎస్ కార్యకర్త హత్య పట్ల నిరసన

షాద్‌నగర్‌రూరల్: కేరళలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తను దారుణంగా హత్య చేయడం పట్ల వీహెచ్‌పీ నేత బండారి రమేష్ తీవ్రంగా ఖండిం చారు. దేశ, ధర్మ ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమించే ఆర్ఎస్ఎస్ కార్యకర్తను హత్యచేయడం, కార్యాలయాలపై దాడులు చేయడం కేరళలో నిత్యకృత్యమయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేరళ ప్రభుత్వంపై ఉందన్నారు.

రైతుల పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నందిగామ: మండల కేంద్రంలోని పలువురు రైతుల పంట పొలాలను సోమవారం విత్తనపరిశోధన శాస్త్రవేత్తలు పరిశీలించారు. ప్రభుత్వం సహకార సంఘాల నుంచి సబ్సిడీ ద్వారా అందించిన కంది విత్తనాలు పలువురి రైతుల పొలాల్లో మొలకెత్తకపోవ డంతో వారు సహకార సంఘం, వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకురా వడంతో వారు శాస్త్రవేత్తలను పిలి పించి పరిశీలించారు. శాస్త్రవేత్తలు పంటపొలాల్లోని మట్టిని తీసుకెళ్లి పరీ క్షిస్తామని తెలిపారు. శాస్త్రవేత్తలు కందివిత్తనాలను 10సెంటీమీటర్ల లోతులో విత్తనాలు వేయాలని అంత కుమించి లోతులో వేస్తే విత్తనాలు మొలకెత్తవని సూచించారు. కార్యక్ర మంలో వ్యవసాయాధికారులు మధు, గౌతమి, నందిగామ పీఏసీఎస్ కార్య దర్శి అంజనేయులుగౌడ్, వైస్‌చైర్మన్ కుమార్‌గౌడ్, కృష్ణ, వంకాయల శ్రీని వాస్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.



పంట పొలాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

'ఉపాధి అవకాశాలు కల్పించాలి'

షాద్‌నగర్ రూరల్: గుడుంబా తయారీదారులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ నాయక్ కోరారు. ఈ మేరకు షాద్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు సోమవారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సారా తయారీని నిషేధించడం మంచిదే అయినప్పటికీ గిరిజనులు తమ ఉపాధి కోల్పోయినట్లు తెలిపారు. అందువల్ల ప్రభుత్వం వారికి రెండు లక్షల ఆర్థిక సహాయం అందించి ఉపాధి అవకాశాలను కల్పించాలని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సుమన్‌నాయక్, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్ తదితరులున్నారు.

చైనా వస్తువులు బహిష్కరించాలి

● ఏబీవీపీ నాయకుల ప్రచారం

కొత్తూర్: చైనా వస్తువులు బహిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఏబీవీపీ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. స్వదేశీ వస్తువలు వినియోగించి, చైనా వస్తువులను బహిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కన్వీనర్ నరేష్‌చారి, కోకన్వీనర్ శివకుమార్‌చారి, సాయి, అరుణ్‌యాదవ్, సాయిచారి, వినోద్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

స్త్రీనిధి ద్వారా సైకిళ్ల పంపిణీ

కేశంపేట: స్త్రీనిధి ద్వారా సైకిళ్లకు రుణాలు ఇస్తున్నామని ఏపీఎం భగ వంతు తెలిపారు. కేశంపేట మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవ నంలో సోమవారం లింగంధన గ్రామానికి చెందిన సంతోషలక్ష్మీ మహిళా సంఘం సభ్యులకు సైకిళ్లను అందజేశారు. సంఘాల్లో ఉన్న సభ్యులు సైకిళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే రుణాలు ఇస్తామని వివరించారు.

'సస్పెన్షన్లను నియంత్రించాలి'

కొందుర్గు: ప్రభుత్వ ఉపాధ్యాయులను స్వల్ప కారణాలతో విచారణ లేకుండానే సస్పెన్షన్ చేయడాన్ని నియంత్రించాలని టీపీయూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలయ్య డిమాండ్ చేశారు. సోమ వారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అకారణంగా సస్పె న్షన్ చేయడం వల్ల ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శులు వెంక టయ్య, శివారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్, కొందుర్గు, చౌదరిగూడ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్‌సాగర్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఢిల్లీ వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

షాద్‌నగర్ రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావే శాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న నిరసన కార్య క్రమాలకు సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మార్పీఎస్ నాయ కులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామగళ్ల సుందర్, మీసాల సదానందం, అమరేందర్, అంతిరెడ్డిగూడ రమేష్, సురేష్, బాల్‌రాజ్, ఉమేష్, దర్శన్ తదితరులున్నారు.

ఉత్తమ డ్రైవర్లకు సన్మానం

షాద్‌నగర్ రూరల్: షాద్‌నగర్ డిపోలో గత 26 సంవత్సరాలకు పైబడి డ్రైవర్లుగా పనిచేస్తూ ఎటు వంటి ప్రమాదాలు జరగ కుండా విధులు నిర్వహిం చిన డ్రైవర్లను సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రమాదాల నివారణ వారో త్సవాలను పురస్కరించు కొని ముగింపు కార్యక్రమం డిపో ఆవరణలో జరిగింది. ఉత్తమ డ్రైవర్లుగా ఎంపి కైన సి.ఆర్. చందర్, జె.కిషన్, జిలానీలను సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్తయ్య మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు అందరు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ఏఎంఎఫ్ చంద్రం పాల్గొన్నారు.



డ్రైవర్లను సన్మానిస్తున్న మేనేజర్, సిబ్బంది

ఆన్‌లైన్ నమోదుతో అయోమయం

కొందుర్గు: రేషన్‌కార్డులో ఐదు మంది కుటుంబ సభ్యుల పేర్లు ఉండగా రేషన్ దుకాణంలో మాత్రం ముగ్గురి పేర్లే చూయిస్తుండడంతో లబ్ధిదారునితో పాటు డీలర్, అధికా రులు కూడా అయోమయానికి గుర వుతున్నారు. బాధితుని వివరాల మేరకు మండల పరిధిలోని ముట్పూరు గ్రామానికి చెందిన మామిడిపల్లి రామయ్య కుటుంబంలో మొత్తం 5 మంది సభ్యులున్నారు. గతనెల వరకు 5 మందికి 30 కిలోల బియ్యం ఇచ్చారు. ఈనెలలో బియ్యా నికి వెళితే ఈ పాస్ మిషన్‌లో కేవలం ముగ్గురి పేర్లు చూయిస్తుండడంతో 18 కిలోల బియ్యం ఇస్తానని చెప్ప డంతో రామయ్య రెవెన్యూ అధికారు లకు విషయం తెలిపారు. మీసేవకు వెళ్లి ఆధార్ లింక్ చేయించుకోమనగా మీసేవలో 5మంది కుటుంబ సభ్యుల పేర్లు వస్తున్నాయి. ఈ విషయమై తహసీల్దార్ ప్రమీలరాణిని సంప్రదించగా రామయ్య రేషన్‌కార్డులో రాని ఇద్దరి పేర్లను నమోదు చేయిస్తామని తెలిపారు. ఏది ఏమైనా ఆన్‌లైన్ నమోదులో జరిగిన పొరపాట్లతో ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదా రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులకు సోమవారం జిల్లేడ్-చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన సి. జంగయ్య, ఏ. భీమయ్యలకు రెండు ఆటోలను బ్యాంకు మేనేజర్ దొరబాబు లబ్ధిదారులకు అందజే శారు. కార్యక్రమంలో రమేష్, గౌరీశంకర్ పాల్గొన్నారు. - కొందుర్గు

'మొక్కలు నాటి సంరక్షించాలి'

షాద్‌నగర్ అర్బన్: కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి అన్నారు. పట్టణంలోని యమ్మీ బేకరీ ప్రాంతంలో సోమవారం మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా సీపీ సందీప్ శాండిల్య, డీసీపీ పద్మజ, ఏసీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటించామని తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, యూత్ సభ్యులు వెంకటేష్ యాదవ్, మహేష్ యాదవ్, శ్రీశైలం, జి.టి.శ్రీనివాస్, సర్వర్, రాజీవ్, రమేష్, శివ, సునిల్, చెన్నయ్య, సాయి, నాని పాల్గొన్నారు.



మొక్క నాటి నీరుపోస్తున్న సీఐ శ్రీనివాసచారి

మరింత నాణ్యతగా

మధ్యాహ్న భోజనం



భోజనం తింటున్న విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నీళ్లచారు, ఉడకని అన్నం, కట్టెల పొయ్యి మీద భోజనం తయారీ లాంటివి ఉండకుండా విద్యాశాఖ కసరత్తులు ప్రారంభించింది. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పటిష్ఠంగా అమలుచేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పట్టిక ప్రకారం నాణ్యమైన భోజనం అందించేందుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు ముకుతాడు వేసేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. పథకాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది.

- మార్గదర్శకాలను జారీచేసిన ప్రభుత్వం
- విద్యార్థులు, పోషకులతో కమిటీలు
- వంట చేసేందుకు రాయితీ సిలిండర్లు



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

కొడంగల్ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో పలు అవాంతరాలు ఎదురవుతున్నాయి. మధ్యాహ్న భోజనంలో పారదర్శకతను పెంపొందిస్తూ విద్యార్థులను పాఠశాలల వైపు ఆకర్షితులు చేసేందుకు నూతన కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాలోని 18 మండలాల పరిధిలో 1056 పాఠశాలల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయా పాఠశాలల్లో 80వేలకు పైగా విద్యార్థులు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా కోసం కమిటీలను ఏర్పాటుచేయాలని విద్యాశాఖ రూపొందించింది. ఈ కమిటీలో విద్యార్థులు, వారి తల్లిండ్రులు ఉండాలని నిర్ణయించింది. కమిటీలు మధ్యాహ్న భోజనం వడ్డించే ఏజెన్సీలు పట్టిక మేరకు వడ్డిస్తున్నారో లేదో పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. భోజనానికి ఉపయోగిస్తున్న బియ్యం, ఇతర వంట సామాగ్రి తూకం వేసి రిజిష్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. వంట పూర్తయిన తర్వాత వంటకాలను రుచి చూసి తమ అభిప్రాయాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన పట్టిక ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటుచేసేలా ఏజెన్సీ నిర్వాహకులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

రాయితీ డబ్బు ప్రధానోపాధ్యాయుడి ఖాతాలోకి..

పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన విధుల నుంచి తమను తప్పించాలని ప్రధానోపాధ్యాయులు పలుమార్లు విద్యాశాఖకు విన్నవించినా వారికే పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. ఇక నుంచి భోజనం తయారీకి వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ల రాయితీని సైతం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడి పేరిట ఉన్న ఖాతాలోకి సొమ్మును జమ చేసేలా చర్యలు చేపట్టనున్నారు.

ఇకపై ఇలా చేయాలి..

ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వివరాలు పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డుపై రాయాలి. ప్రభుత్వం నిర్ణయించిన పట్టిక మేరకు భోజనాన్ని అందించాలి. వారానికి మూడు రోజులు కోడిగుడ్డు ఇచ్చే విధంగా ఏజెన్సీ నిర్వాహకులతో ప్రధానోపాధ్యాయులు లిఖిత పూర్వకంగా ఒప్పందం చేసుకోవాలి. ముందుగా భోజనాన్ని పాఠశాల సిబ్బంది రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు అందించాలి. భోజనం తయారీలో నాణ్యతగా ఉండేలా కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలి. విద్యార్థులు తాగే నీరు కలుషితం కాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థుల ఆధార్ నెంబర్‌ను నమోదు చేసుకుంటూ భోజన పథకం అమలులో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల సమక్షంలో బియ్యాన్ని తూకం వేసి రిజిష్టర్‌లో నమోదు చేయాలి. దీన్ని అధికారులు తనిఖీ చేసినప్పుడు బియ్యం తూకంలో తేడా వస్తే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. భోజనానికి ముందు, తర్వాత విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేలా ఉపాధ్యాయులు చూడాలి. పరిశుభ్రమైన ప్రదేశాల్లో భోజనం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన పదార్థాలను ఉపయోగించేలా ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు చూడాలి. ప్రతి నెల 8వ తేదీలోపు నిర్వాహకుల బిల్లుల చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

పకడ్బందీగా అమలు చేస్తాం



ప్రభుత్వం నూతనంగా జారీచేసిన మార్గదర్శకాల మేర పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పథకం అమలును నిత్యం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషిచేస్తాం. ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలను అందిస్తూ మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తాం. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన ఏజెన్సీలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదు.

-వెంకట్రామ్‌రెడ్డి, ఎంఈవో, కొడంగల్



ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు, శిక్షకులు



మొక్కలు నాటుతున్న జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లని జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి ఇ.వెంకటేశ్వర్‌రావు అన్నారు. హరితహారంలో భాగంగా సోమవారం సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఆయనతోపాటు సిబ్బంది, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ఏర్పడే లాభాలను విద్యార్థులకు ఆయన వివరించారు. చెట్లను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోచర్లు, ట్రీనర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు, జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి





మొక్కలతో విద్యార్థుల ప్రదర్శన

సమాచార హక్కు చట్టం..

సామాన్యుడి ఆయుధం



చేవెళ్ల రూరల్ : పాలనలో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం కోసం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని 2005లో అమలులోకి తీసుకొచ్చింది. ప్రభుత్వ పథకాల అమలు, పనుల పురోగతి వంటివి సామాన్యులు సైతం తెలుసుకోవాలనేదే ఈ చట్టం ముఖ్యం ఉద్దేశం. సమాచారం కావాల్సినవారు ఆయా శాఖలకు దరఖాస్తు చేసుకుని సమాచారాన్ని పొందవచ్చు.

- ప్రభుత్వ శాఖల వివరాలు, అమలవుతున్న పథకాలు, అధికారుల విధుల గురించి సమాచారం అడగవచ్చును.
- పథకాలకు సంబంధించిన అధికారులు రూపొందించిన ప్రణాళికలు, ప్రతిపాదన, ఇప్పటివరకు చేసిన చెల్లింపులు.
- సబ్సిడీ పథకాలు తెలుసుకోవడం, నిధుల వివరాలు, లబ్ధిదారుల వివరాలు.
- ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు అందిస్తున్న రాయితీలు, పర్మిట్లు, అనుమతల వివరాలు.
- ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డులు, ప్రతాలు, చెల్లించిన పన్నులు, సేకరించిన నిధులు, వాటి ఖర్చులు.
- ప్రభుత్వం నుంచి జారీ అయ్యే మెమోలు, జీవోలు, తయారుచేసిన నివేదికలు, లాంగ్‌బుక్ నిబంధనలకు లోబడి ఏ ఇతర సమాచారం అయినా అడగవచ్చు.

దరఖాస్తు చేసుకునే విధానం..

- అక్షరాస్యులు. నిరక్షరాస్యులు, పట్టణాలు, పల్లెలు, పేద ధనిక, లింగ, వయోబేధం, లేకుండా ఎవరైనా ఈ చట్టం కింద వివరాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తుదారుడు తాను కోరుకున్న సమాచారానికి కారణాలు చెప్పాల్సిన పని లేదు.
- సమాచారం సేకరించిన తర్వాత సదరు వ్యక్తికి అందజేసేందుకు వీలుగా చిరునామా ఫోన్ నెంబర్ ఇస్తే సరిపోతుంది.
- జిల్లా నుంచి గ్రామ పంచాయతీ వరకు కార్యాలయంలో సంబంధిత పీఆర్వోలు ఉంటారు. ఆ శాఖ మరో ఆప్పీల్ అధికారి ఉంటారు.
- జిల్లా స్థాయిలో నోడల్ అధికారి ఉంటారు.
- దరఖాస్తుదారుడు పీవో పేరుతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
- కోరిన సమాచారం 30 రోజుల్లోగా ఇవ్వాలి. లేని పక్షంలో దరఖాస్తుదారుడు నోడల్ అధికారికి ఇవ్వచ్చు. అయినా సమాధానం రాకపోతే 90 రోజుల్లో నేరుగా రాష్ట్ర సమాచార శాఖకు ఫిర్యాదు చేయవచ్చు. కేసు నమోదైన తర్వాత రాష్ట్ర సమచార కమిషనర్‌కు ఆ అధికారిపై చర్య తీసుకుంటారు.
- గడువులోగా సమాచారం ఇవ్వకపోతే దరఖాస్తుదారుడికి రోజుకు రూ.200 నుంచి రూ.25వేల వరకు పరిహారం చెల్లించే అవకాశం ఉంది.

ఇవ్వకూడని సమాచారం..


- దేశభద్రతకు, వైజ్ఞానిక ఆర్థిక ప్రయోజనాలు, విదేశాలతో సంబంధాల లాంటివి సమాచారం ఇవ్వరు.
- న్యాయస్థానాల్లో విచారణకు రానున్న, విచారణలో ఉన్న విషయాలకు సంబంధించిన సమాచారం ఇవ్వరు.
- దర్యాప్తు ప్రక్రియ నేరస్తులను పట్టుకునేందుకు, విచారణ చేసేందుకు ఆవరోధాలు కల్పించే సమాచారం అందించబడదు.
- పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల హక్కుల గురించి సమాచారం ఇవ్వరు.

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్)

జిల్లాలో నెలరోజులుగా నిర్వహించిన ఆపరేషన్ 'ముస్కాన్' సోమవారంతో ముగిసింది. ఊరు, వాడ, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా 9 బృందాలు జిల్లాలో ముమ్మరంగా పర్యటించాయి. మొత్తం 87మంది పిల్లలకు పని నుంచి విముక్తి

ముగిసిన.. ఆపరేషన్ 'ముస్కాన్' 3

- 87 మంది పిల్లలకు విముక్తి
- యజమానులపై కేసుల నమోదు..
- విముక్తుల్లో.. 85 బాలకార్మికులు
- వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలే అధికం..
- బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన చౌరస్తాలో పిల్లల బిక్షాటన





సంవత్సరం	జనవరిలో..	విముక్తి	జులైలో..	విముక్తి
2015	స్మైల్ 1	104	ముస్కాన్ 1	120
2016	స్మైల్ 2	76	ముస్కాన్ 2	155
2017	స్మైల్ 3	66	ముస్కాన్ 3	87

కల్పించి యజమానులపై కేసులు నమోదు చేశారు. ఆపరేషన్ ముస్కాన్‌లో పట్టుబడ్డ పిల్లలో 85మంది బాలకార్మికులు ఉండగా ఇద్దరు మాత్రం బిక్షాటన చేసుకునే పిల్లలున్నారు. మధ్యప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారు. శంషాబాద్, షాద్‌నగర్, ఎల్బీనగర్, మియాపూర్, హయత్‌నగర్ ప్రాంతాల్లో పనిచేస్తూ.. బృందం సభ్యులకు చిక్కారు. బిస్కెట్ కంపెనీ, మెకానిక్ సెంటర్లు, టింబర్‌డిపో, కార్‌పెంటర్, కిరాణ, దాబా, హోటళ్లు తదితర దుకాణాల్లో వెట్టి చాకిరి చేస్తున్న పిల్లలను గుర్తించి పట్టుకున్నారు. పేదరికంలో తమ పిల్లలను తల్లిదండ్రులు కడుపునిండా తిండి పెట్టలేమని భావించే కొంత మంది తల్లిదండ్రులు పనిలో పెట్టారు. మరి కొంతమంది సంపాదన కోసం పిల్లలను బాలకార్మికులుగా తయారు చేశారు. పేదరికంలో మగ్గిపోతున్న చిన్నారుల నిస్సాహయతను తమ సొమ్ము చేసుకునే వారిపై ఉక్కుపాదం మోపారు. మహిళా శిశుసంక్షేమ శాఖ నుంచి డీడబ్ల్యువో, డీసీపీయు, సీడబ్ల్యు, చైల్డ్‌లైన్ నుంచి 1098 సభ్యులు, పోలీసు సిబ్బంది, కార్మిక శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో హోటళ్లు, దాబాలు, కిరాణ దుకాణాలు, వెల్డింగ్ షాపులు, మెకానిక్ షాపుల్లో మెరుపు దాడులు నిర్వహించి చిన్నారులకు వెట్టి నుంచి విముక్తి కల్పించారు. బస్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ప్రధాన చౌరాస్తాలో బిక్షాటన చేస్తున్న పిల్లలు, తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారిని అనాథాశ్రమంలో చేర్పించారు. చెత్త కాగితాలు ఏరుతున్న చిన్నారులను గుర్తించి వారి తల్దింండ్రులకు కౌన్సిలింగ్ చేశారు. పిల్లలను బడికి పంపిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పిల్లలతో పనులు చేయించరాదు

మల్లారెడ్డి, శిశుసంక్షేమాధికారి



చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవటం నేరం. 14 ఏళ్ల లోపు పిల్లలంతా బడిలోనే ఉండాలి. ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలైలో ఆపరేషన్ ముస్కాన్‌తో దాడులు నిర్వహించి బాలలకు విముక్తి కల్పిస్తున్నాం. ఈ నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 87 మంది పిల్లలకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాం.

'స్వీట్‌కార్న్'తో అధిక లాభాలు

● సాగుపై ఆసక్తి చూపుతున్న అన్నదాతలు

అనంతగిరి: కూరగాయలు, పూలు పండించి పంట చేతికి రాక, పంట చేతికి వచ్చినా ధర లేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయంగా స్వీట్‌కార్న్ పండించి లాభాలు గడిస్తున్నారు. ఈ స్వీట్ కార్న్ పండించేందుకు ఎకరాకు రూ.15వేలు ఖర్చు అవుతుండగా మూడు నెలల్లో పంట చేతికి అందుతుంది. మిగతా పంటల మాదిరిగా స్వీట్‌కార్న్ ధర తక్కువగా వచ్చేమాటే ఉండదని రైతులు చెప్తున్నారు. పంట చేతికి వచ్చాక బుట్టలు తీయగా మిగిలే చొప్ప పశువులకు సైతం మేతగా ఉపయోగ పడుతుంది. ఈ మేతను స్వంతంగా పశువులకు వాడుకోవడం జరుగుతుంది. ఈ మేతకు మార్కెట్‌ల్ మంచి డిమాండ్ ఉంది. ఈ మేతను డేరి ఫామ్‌లలో గేదెలకు,అవులకు విరివిగా ఉపయోగిస్తుంటారు. ఈ మేతను కోసి పొలం గట్టుపై ఉంచినా సంవత్సరం వరకు పాడవకుండా ఉంటుంది. వర్షాకాలంలో స్వీట్ కార్న్ తినేందుకు ఎక్కువగా ఇష్టపడుతుండటంతో ఈ సమయంలో ధర ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుం కిలో రూ.12 నుంచి రూ.20 వరకు మార్కెట్‌లో పలుకుతుంది. ఎకరాకు సుమారు రూ.45 వేలక వరకు స్వీట్ కార్న్ ద్వారా లాభాలు వస్తాయని రైతులు చెప్తున్నారు. మూడు నెలల పంట కావడంతో మళ్లీ మరో పంట వేసుకోవచ్చని రైతులు చెప్తున్నారు.



స్వీట్‌కార్న్ పంట



రెండు ఎకరాలు సాగు చేశాను..

బుజంగ్‌రెడ్డి, పులుమద్ది



రెండు ఎకరాల్లో ఈ స్వీట్ కార్న్ సాగు చేస్తున్నాను. రెండు ఎకరాలకు కలుపుకుని రూ.30వేల పెట్టుబడి పెట్టాను. ఇప్పుడు ధర భాగానే ఉంది. పెట్టుబడులు పోనూ రైతులకు రూ.70వేలకు పైగానే లాభం వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో తనకు ఇతర పంటలకు పెట్టుబడి పెట్టేందుకు మంచి ఆసరా దొరికింది.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

- పెద్దమంగళారంలో వైభవంగా నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమం
- సంగమేశ్వరాలయంలో శ్రావణ మాస ఉత్సవాలు, పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



మూలవిరాట్‌లకు అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

మొయినాబాద్: 'రామలక్ష్మణ జానకీ జై బోలో హనుమాన్‌కి' అనే నినాదాలతో మండల పరిధిలోని పెద్దమంగళారం హనుమాన్ దేవాలయ ప్రాంగణం మారుమోగింది. గ్రామంలో నిర్వహిస్తున్న అభయ ఆంజనేయస్వామి సహిత నవగ్రహ, గణపతి, నూతన ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దాన్యధివాసము, తదితర పూజలు నిర్వహించారు. గ్రామంలోని వందలాది మంది భక్తులు పాలతో అభిషేకాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ సరసరాల్లో సందడి నెలకొంది. పక్క గ్రామాలకు చెందిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



పెద్దమంగాళారంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

శివనామ స్మరణతో.. సంఘమేశ్వర స్వామి ఆలయం

మండల పరిధిలోని కనకమామిడి సంగమేశ్వరస్వామి దేవాలయం శివ నామస్మరణతో మారుమోగింది. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆలయంలో భ్రమరాంభ దేవికి. సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వెయ్యొనొక్క కలిశాలతో స్వామికి అభిషేకం చేశారు. ఆలయ సమీపంలోని కోనేరు నుంచి కలిశాలతో నీళ్లు తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. అంతకు ముందు ఆలయం ముందున్న మండపంలో కలిశపూజ నిర్వహించారు. వందలాది మంది భక్తుల చేతుల మాదుగా ఈ కార్యక్రమం జరిగింది. కనకమామిడితో పాటు కేతిరెడ్డిపల్లి, సజ్జన్‌పల్ల, చాకలిగూడ, కంచమోనిగూడ, సురంగల్ తదితర గ్రామాలతో పాటు హైదరాబాద్‌నుంచి భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



సంఘమేశ్వరాలయంలో కలశ పూజ

మొయినాబాద్‌లో

మొయినాబాద్ మండలంలో కేంద్రంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అర్చన. మంగళహారతి పూజా కార్యక్రమాలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని హనుమాన్ దేవాలయంలోసైతం పూజలు చేశారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూజకు సిద్ధంగా ఉంచిన కలశాలు

At present member nations of NATO?

Current Affairs & GK

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
1) England 2) India
3) South Africa 4) Australia

2. **105th Indian Science Congress 2018 to be held in**
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. **Find the wrong pair?**
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. **Name the largest economy in the European Union (EU)?**
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. **The United Nations declared 2017 as…..**
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. **Nobel Prizes are awarded every year in …..**
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. **Find the Indirect Tax?**
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. **National Democratic Alliance (NDA) was founded in**
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. **At present member nations of NATO?**
1) 27 2) 28 3) 29 4) None of these

11. **Who is associated with Bachpan Bachao Andolan?**
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. **Income Tax Day observed every year in India on…..**
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. **Who is Takehiko Nakao?**
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising**



A. Ravi Prakash Reddy
Senior Faculty

Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. **Rahul Chaudhari is associated with which sport?**
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. **Who among the following person is NOT associated with BRICS countries?**
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. **Which of these are payment banks in India?**
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. **What is the 'Malabar Exercise 2017'?**
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. **Find the correct statement?**
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. **Name the trophies/Cups which are associated with Tennis?**
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. **The current Central Vigilance Commissioner of India?**
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
